# నివాస్ న్యూస్

తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 446 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, శనివారం.23.08.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


## తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం రోజు ప్రజాభవన్ కు రానున్నారు. ఉద్యోగ నియామకపత్రాలను అందచేయనున్నారు



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 22**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు ప్రజాభవన్ కు రానున్నారు. ఉద్యోగ నియామకపత్రాలను అందచేయనున్నారు. ప్రజాభవన్ లో 320 మంది కి ఉద్యోగ నియామక పత్రాలను రేవంత్ రెడ్డి అందచేయనున్నారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో పాటు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కూడా పాల్గొంటారు. అధికారంలోకి వచ్చిన తర్వాత వివిధ శాఖల్లో నియమితులైన 320 మందికి ఉద్యోగ నియామకపత్రాలను అందించిన అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అక్కడే ప్రసంగించనున్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన ఉద్యోగాల నోటిఫికేషన్లతో పాటు భర్తీ చేసిన ఉద్యోగాల గురించి కూడా ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించనున్నారు.


## రాజువై వారందర్నీ నడిపించు పవన్‌కు ప్రేమతో చిరు



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్ట్ 22**

నీకు తమ్ముడిగా పుట్టడం నా అదృష్టమంటూ చిరంజీవికి పవన్ విషెస్ చెప్పగా నీకు అన్నయ్యని అయినందుకు ఎంతో ఆనందంగా ఉందని చిరు అన్నారు. మెగాస్టార్ చిరంజీవి నేడు 70వ పుట్టినరోజు చేసుకుంటున్నారు.

## మెగాస్టార్ చిరంజీవి కి 70 పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ఏపీ సీఎం



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 22**

మెగాస్టార్ చిరంజీవికి 70వ పుట్టినరోజు శుభాకాంక్షలు – సినిమా, దాతృత్వంలో అద్భుత ప్రయాణం లక్షలమందికి స్ఫూర్తినిచ్చింది – సేవ, అంకితభావంతో ఇంకా ఎందరో జీవితాలను ప్రభావితం చేయాలని కోరుకుంటున్నా – నిండు నూరేళ్లు ఆరోగ్యం, ఆనందంతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా సీఎం చంద్రబాబు

## తగ్గుముఖం పట్టిన గోదావరి

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

ఉగ్రరూపం దాల్చిన గోదావరి శాంతించింది. క్రమంగా ప్రవాహం తగ్గుముఖం పట్టింది. గురువారం నాటికి 52 అడుగులకు చేరుకున్న గోదావరి శుక్రవారం సాయంత్రానికి 44.5 అడుగులకు చేరింది. దీంతో రెండో ప్రమాద హెచ్చరికను అధికారులు ఉపసంహరించారు. ఇదే సమయంలో ధవళేశ్వరం కాటన్ బ్యారేజీ వద్ద 14.30 అడుగుల వద్ద ప్రవాహం స్థిరంగా ఉంది. బ్యారేజీకి చెందిన 175 గేట్లను ఎత్తి 13,57,119 క్యూసెక్కుల నీటిని సముద్రంలోకి విడుదల చేస్తున్నారు.

నీట మునిగిన కాజ్‌వేలు, రాకపోకలు బంద్‌బ్యారేజీ నుంచి దిగువకు నీటిని విడుదల చేయడంతో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని పలు కాజ్‌వేలు నీట మునిగాయి. దీంతో గ్రామాలకు రాకపోకలు స్తంభించాయి. సఖినేటిపల్లి మండలంలో అప్పనిరాముని లంక గ్రామానికి వెళ్లే కాజ్‌వే నీట మునిగింది. అయివల్లి మండలంలో అయినవిల్లి లంక, పి.గన్నవరంలో కనకాయలంక కాజ్‌వే, మామిడికుదురులో అప్పనపల్లి కాజ్‌వేలు నీట మునిగాయి. ఆలమూరు మండలంలో బడుగువాని లంక, పి.గన్నవరంలో గంటి పెదపూడి, ఊడుమూడు లంక, అల్లవరం మడలంలో బోడసకుర్రు పల్లెపాలెం లంకల్లోకి వరద నీరు ప్రవహించింది.

## పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు తప్పిదం

### కానిస్టేబుల్ అభ్యర్థులకు తీరని అన్యాయం
### అందరికీ పిటిషన్ బెనిఫిట్స్ వర్తించేలా ఉద్యమం
### "ప్రతి అభ్యర్థి కన్నీటి చుక్కకు న్యాయం "
### ప్రజాధర్మ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు చుంచు కుమార్



హైదరాబాద్ ప్రతినిధి నివాస్ న్యూస్ ఆగస్టు 22:

కష్టాల అగ్నిపథం – ఉద్యోగం కోసం పోరాటం

ఏళ్ల తరబడి రాత్రింబగళ్లు కష్టపడి, అన్నం మానుకుని, ఐదు రూపాయల భోజనం చేస్తూ, గదులలో తలదాచుకుని, కుటుంబాల ఆశల బరువుతో, అనేక అఘోర రాత్రులు తట్టుకుని కానిస్టేబుల్ ఉద్యోగం కోసం ప్రాణం పణంగా పెట్టిన వేలాది నిరుద్యోగ యువత.

వారి కలలన్నీ తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ నియామక బోర్డు (TGPRB) చేసిన 12 ప్రశ్నల పొరపాటు వల్ల నేలమట్టమయ్యాయి. ఈ తప్పిదం వల్ల మార్కులు కోల్పోయి, అర్హత సాధించినా ఉద్యోగాలు కోల్పోయారు.

హైకోర్టు తీర్పు – ప్రభుత్వ నిర్లక్ష్యం

హైకోర్టు స్పష్టంగా చెప్పింది: "పిటిషనర్లకు లబ్ధి ఇవ్వాలి".

అయినా ప్రభుత్వం మాత్రం "తప్పులేదు" అని చేతులు కడిగేసుకుంది.

నిజాయితీగా పరీక్షలు రాసిన అభ్యర్థులు ఉద్యోగం కోల్పోతే, ఇది ప్రజా పాలన కాదు – ప్రజా మోసం!

చుంచు కుమార్ ఆవేదన

"ప్రతిభ ఉన్నా, నైపుణ్యం ఉన్నా, అన్ని అర్హతలు సాధించినా కేవలం బోర్డు తప్పిదం వల్ల ఉద్యోగాలు కోల్పోవడం తీవ్రమైన అన్యాయం.

ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం తక్షణ నిర్ణయం తీసుకొని, ప్రతి బోర్డు తప్పిదం వల్ల మార్కు కోల్పోయిన అభ్యర్థికి ఉద్యోగం ఇవ్వాలి.

అలా చేస్తేనే ప్రజా పాలనకు గౌరవం వస్తుంది,

లేకపోతే ప్రజల ఆగ్రహాన్ని ఎదుర్కోవాల్సిందే!"

ప్రజాధర్మ పార్టీ హెచ్చరిక

పిటిషన్ బెనిఫిట్స్ వెంటనే అమలు చేయాలి.

ఉద్యోగాలు కోల్పోయిన ప్రతి అభ్యర్థికి న్యాయం జరగాలి.

నకిలీ సర్టిఫికెట్లతో జరుగుతున్న మోసాలను అరికట్టాలి.

పోలీస్ నియామకాలలో పూర్తి పారదర్శకత రావాలి.

"ఇప్పటికైనా స్పందించకపోతే – రాష్ట్రవ్యాప్తంగా సమ్మెలు, ధర్నాలు, ఉద్యమాలు తప్పవు!"

ధర్మం కోసం న్యాయం కోసం అందరూ ఐక్యంగా పోరాట ఉధృత ఉద్యమం:

ఈ పోరాటం కేవలం ఒక ఉద్యోగం కోసం కాదు.

ఇది ప్రతి ఇంటి కల కోసం.

ఇది ప్రతి తల్లిదండ్రి చెమటకు న్యాయం కోసం.

ఇది ప్రతి యువకుని భవిష్యత్తు కోసం.

మేధావులు, విద్యార్థి సంఘాలు, ప్రజా సంఘాలు అందరూ ఈ అన్యాయానికి వ్యతిరేకంగా ఒకే వేదికపైకి రావాలి.

నకిలీ పత్రాల మోసం –

ప్రభుత్వమే సమాధానం చెప్పాలి

"దాదాపు 59 మంది అభ్యర్థులు నకిలీ సర్టిఫికెట్లతో ఉద్యోగం పొందారు.

ఇది ఎవరి నిర్లక్ష్యం..? ఎవరి అవినీతి..?

ప్రభుత్వమే సమాధానం చెప్పాలి!" అని చుంచు కుమార్ తీవ్రంగా డిమాండ్ చేశారు. ఈ యొక్క నకిలీ సర్టిఫికెట్ల వెనుక ఎవరెవరు హస్తముందో ప్రభుత్వం చెప్పాల్సిన అవసరం ఉంది.

కానిస్టేబుల్ అభ్యర్థులకు న్యాయమే తిది నిర్ణయం


"ప్రజలకు న్యాయం చేయండి. పారదర్శక నియామకాలు జరపండి.

లేకపోతే ప్రజలు న్యాయం కోసం ఉద్యమాలు చేయకుండా ఆపలేరు!" – ప్రజాధర్మ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు చుంచు కుమార్

## కృష్ణా,గోదావరి నదుల్లో వరద ప్రవాహాలపై సీఎం సమీక్ష

### అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సీఎం ఆదేశాలు
### ఎరువుల లభ్యత, సరఫరా, క్షేత్రస్థాయి పరిస్థితులను సమీక్షించిన సీఎం
### కాకినాడ సమీపంలో గ్యాస్ లీక్ ఘటనపై ఆరా తీసిన ముఖ్యమంత్రి
### ఢిల్లీ నుంచి సీఎస్, డీజీపీలతో టెలికాన్ఫరెన్స్ ద్వారా రివ్యూ చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు

**అమరావతి, నివాస్ న్యూస్ ఆగస్టు 22**



గోదావరి, కృష్ణా నదులకు ఎగువ నుంచి వస్తున్న భారీ ప్రవాహాలు, వరదల పరిస్థితిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఢిల్లీ నుంచి సీఎస్ కె.విజయానంద్, డీజీపీ హరీష్ కుమార్ గుప్తాలతో పాటు ఇతర ఉన్నతాధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా తాజా పరిస్థితులపై సీఎం ఆరా తీశారు. రెండు నదులకు వస్తున్న వరద ప్రవాహాలు, పలు ప్రాంతాల్లో నీట మునిగిన పంటలు, నివాస సముదాయాలకు సంబంధించి అధికారులు సీఎంకు వివరించారు. కృష్ణా నదికి ఎగువ నుంచి వస్తున్న ప్రవాహాలతో శ్రీశైలం నుంచి 5.20 లక్షలు, నాగార్జున సాగర్ నుంచి 4.32 లక్షలు, పులిచింత నుంచి 4.07 లక్షలు, ప్రకాశం బ్యారేజ్ నుంచి 4.53 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నట్టు అధికారులు తెలిపారు. గోదావరి నదిలోనూ భారీగానే వరద ప్రవాహాలు వస్తున్నాయని ప్రస్తుతం ధవళేశ్వరం బ్యారేజ్ నుంచి 13,42,307 క్యూసెక్కుల నీరు దిగువకు విడుదల అవుతోందని సీఎంకు వివరించారు. గోదావరి వరదల కారణంగా పరివాహక ప్రాంతంలోని లంక గ్రామాలు, పోలవరం ముంపు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయని అధికారులు వివరించారు. ఈ ప్రాంతాల్లో ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయడంతో పాటు అవసరమైన ఏర్పాట్లు చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. అధికారం యంత్రాంగం సమస్య వచ్చిన తరువాత స్పందించటం కంటే ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముందుగానే సన్నద్ధతో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని చెప్పారు. వరదలు, భారీ వర్షాలపై ఆయా ప్రాంతాల ప్రజల ఫోన్లకు నిరంతరం ఖచ్చితమైన సమాచారం ఇచ్చి...తప్పుడు ప్రచారాలకు తావు లేకుండా చూడాలని చెప్పారు. ఎరువుల కొరత లేకుండా చర్యలు

రాష్ట్రంలో ఎరువులు, పురుగుమందుల లభ్యత, సరఫరా అంశంపైనా సీఎం సమీక్ష చేశారు. ఎరువుల కొరత అనే సమస్య లేకుండా అధికార యంత్రాంగం పనిచేయాలని సూచించారు. ఎరువుల కృత్రిమ కొరత సృష్టించినా, దారి మళ్లించినా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విజిలెన్స్ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండి ఎరువులు దారి మళ్లకుండా, ధర పెరగకుండా చూడాలని సీఎం సూచించారు. ఎరువుల కొరత అనే సమస్య ఉన్నట్లు ఎక్కడ నుంచి సమాచారం వచ్చినా...రాష్ట్ర స్థాయి నుంచి క్షేత్రస్థాయి వరకు ఉన్నతాధికారులు స్వయంగా పరిశీలించి సమస్యలను పరిష్కరించాలని స్పష్టం చేశారు. కాకినాడ జిల్లా తాళ్లరేవు మండలం ధరియాల తిప్ప సమీపంలో సముద్రంలో ఓఎన్జీసీ గ్యాస్ పైప్ లీక్ ఘటన పైనా సీఎం అధికారులతో మాట్లాడారు. రాత్రి 1.30 గంటకు గ్యాస్ లీక్ తో మంటలు భారీగా ఎగిసి పడ్డాయని గంటన్నర వ్యవధిలోనే గ్యాస్ సరఫరా నిలిపివేసి లీక్ ను అరికట్టారని అధికారులు తెలిపారు. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం, ఆస్తినష్టం జరగలేదని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. లీక్ అయిన పైప్ ను మొత్తం తనిఖీ చేసి సమీప గ్రామాల ప్రజలు ఆందోళనకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని సీఎం అధికారులను ఆదేశించారు.









## చిరంజీవి 157వ సినిమా పేరు రివీల్ చేసిన డ్కైరెక్టర్ అనిల్ రావిపూడి.




**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్ట్ 22**

మన శంకర వరప్రసాద్ పేరుతో చిరంజీవి సినిమా. గ్లింప్స్ విడుదల చేసిన డ్కైరెక్టర్ అనిల్ రావిపూడి. వచ్చే సంక్రాంతికి విడుదల కానున్న మూవీ.

# రాష్ట్ర స్థాయిలో ఛాంపియన్లు గా నిలవాలి :ప్రిన్సిపాల్ డాక్టరు కె.వెంకటేశ్వర్లు

మెడల్స్ బహుకరించిన సీ ఐ పి.నాగ రాజు





నివాస్ న్యూస్ అశ్వరావుపేట

భద్రాద్రి కొత్తగుడెం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అద్వర్యంలో మందలపల్లి తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ మైదానంలో జరగుతున్న జిల్లా జానియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ పోటీలను ప్రిన్సిపాల్ డా.కె.వెంకటేశ్వర్లు మరియు సి ఐ నాగరాజు ముఖ్య అతిథిలు గా విచ్చేసి ఒలింపిక్ జండా ఊపి పరుగుపందెం పోటీలను ప్రారంభించారు.ఈ సందర్బముగా అతిథులు మాట్లాడుతూ...భద్రాద్రి జిల్లా అథ్లెట్లు రాష్ట్ర స్థాయిలో చాంపియన్లు గా నిలవాలని ,చిన్న వయస్సు నుండి పిల్లలని క్రీడల పట్ల తల్లితండ్రుల ప్రోత్సహాన్ని ఇవ్వటం అభిందననియమని,అదే స్పూర్తితో ఛాంపియన్ల గా నిలవాలిని కొరారు. అశ్వరావుపేట సి ఇ పి . నాగరాజు మాట్లడుతూ క్రీడాకారులకు,ప్రోస్తకాలు అందించటానికి తనవంతు కృషి ఎప్పుడు ఉంటుందని హామీ ఇచ్చారు.అశ్వరావుపేట సబ్ ఇనస్పెక్టర్ బి.సాయి కిషోర్ రెడ్డి మాట్లడుతూ.. ఒక అథ్లెటు అయిన అంతర్జాతీయ స్థాయి పతకాలు సాదించి జిల్లాకు మంచి పేరు గుర్తింపు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో గిరిజన బాలబాలికల క్రీడలలో ప్రతిభ కలిగి ఉన్నారని వారిని క్రిడలవైపు నడిపించాలని జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ ను కొరారు. అనంతరము పోటిలలో విజేతలకు ప్రిన్సిపాల్,సి ఐ మరియు ఎస్ ఐ మెడల్స్ మరియు మెరిట్ సర్టిఫికెట్లు బహుకరించారు.ఈ కార్యక్రమాన్ని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరి కె.మహిధర్ అధ్యక్షత వహించగా,జిల్లా కోచ్ పి.నాగేందర్ ఆధ్వర్యంలో కోచ్ లు,జన్ను గిరి,ప్రసాద్, డి.మల్లికార్జున,శ్వేత,ఎర్రయ్య పి.డి లు సున్నం రామరావు, గొపాల్,సమ్మయ్య పోటీలను నిర్వహించారు.

# కృష్ణ ఉట్కూర్ మండలలా కమిటీ ఎన్నిక నియామక పత్రం అందచేత

బహుజన సమాజ్ పార్టీ మక్తల్ అసెంబ్లీ అధ్యక్షులు కెవి నరసింహ




నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం.శుక్రవారం ఉదయం బహుజన సమాజ్ పార్టీ అసెంబ్లీ అధ్యక్షులు కెవి నరసింహ ఆధ్వర్యంలో కృష్ణ ఉట్కూర్ మండలలా కమిటీ ఎన్నిక తో పాటు నియామక పత్రం అందచేయడం జరిగింది ఈ కార్యక్రమనికి ముఖ్య అతితులుగా బహుజన సమాజ్ పార్టీ మక్తల్ అసెంబ్లీ అధ్యక్షులు కె వి నరసింహ విశిష్ట అతితులుగా బహుజన సమాజ్ పార్టీ కోశాధికారి నేరటి మల్లికార్జున మాలరెడ్డి పాల్గొన్నారు ఈ కార్యక్రమనీ ఉద్దేశించి కెవి నరసింహ మాట్లాడుతూ బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కమిటీ ఆదేశానుసారాం అసెంబ్లీ పరిధిలో ఉన్న అన్ని మండలాల కమిటీలా నియామకలలో భాగంగా కృష్ణ ఉట్కూర్ మండలాల కమిటీలా నీయమకం తో పాటుగా నియమాకా పత్రాలు ఇవ్వడం జరిగింది అని అన్నారు అలాగే పార్టీ కండవలు ఎస్తూ నియామక పత్రాలను అందచేయడం జరిగింది మల్లికార్జున మాట్లాడుతూ బహుజన సమాజ్ పార్టీ లో సబ్బండా వర్గాలకు అవకాశాలు ఇవ్వడం మా ప్రతేకత అని అన్నారు బహుజనుల కోసం ఉన్న ఏకైక పార్టీ బహుజన సమాజ్ పార్టీ అని అన్నారు కృష్ణ మండల కమిటీ అధ్యక్షులు గా చేగుంట మారెప్ప ఉపాధ్యక్షులు గుండెబాల్లూరు కావాలి తిరుపతి కార్యదర్శి గుండెబాల్లూర్ జి రవి ప్రధాన కార్యదర్శి ముడుమాల్ బోయ రవి కోశాధికారి చేగుంట బస్వారాజ్ సోషల్ మీడియా కన్వినర్ చేగుంట ప్రకాష్ లను ఎన్నుకున్నారు అలాగే ఉట్కూర్ మండల అధ్యక్షులు గా వాకిటి సంజీవ్ ఉపాధ్యక్షులు గా జి వెంకటేష్ కార్యదర్శి గా ఉషాప్ప లను నియమిస్తూ నియమిక పత్రాలు అందచేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మక్తల్ పట్టణ అధ్యక్షులు లక్ష్మన్ మక్తల్ మండల అధ్యక్షులు జె భేమేష్ హిందూపూర్ అనిల్ మహాదేవ్ అశోక్ అంజి వెంకటేష్ అసెంబ్లీ కమిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# వెంకటాపూర్ మండలంలోని నూతన వధూవరులను ఆశీర్వదించిన తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్క



ములుగు నివాస్ న్యూస్ ఆగస్టు 22

కార్యక్రమంలో భాగంగా మంత్రి వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# భూ నిర్వాసితులకు ఎకరంకు 35 లక్షల రూపాయలు తగ్గకుండా ఇవ్వాలి.

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి డిమాండ్ .





నివాస్ న్యూస్ ప్రతినిధి.మక్తల్ నారాయణపేట కోడంగల్ ఎత్తిపోతల పథకంలో భూములు కోల్పోతున్న భూనిర్వాసితులకు ఎకరంకు 35 లక్షలకు తగ్గకుండా పరిహారం ఇవ్వాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ డిమాండ్ చేశారు. శుక్రవారం రోజు నారాయణపేట మండల పరిధిలోని పేరపల్ల గ్రామంలో భూములు కోల్పోతున్న భూనిర్వాసితులతో మాట్లాడారు . రిజర్వాయర్లో మునుగుతున్న పంట పొలాలను పరిశీలన చేశారు. ప్రజా పాలన, ప్రజా సంక్షేమ కోసం పనిచేస్తున్న అంటున్నా రేవంత్ రెడ్డి ప్రభుత్వం తన సొంత నియోజకవర్గంలో భూ నిర్వాసితులకు అతి తక్కువ పర్యారం ఇస్తూ అన్యాయం చేయొద్దని హితవు పలికారు. 2013 భూసేకరణ చట్టాన్ని అమలు చేయాలని, బలవంతపు సేకరణ చేయొద్దని భూ నిర్వాసితుల యొక్క సమ్మతి మేరకే భూములను సేకరించాలని కోరారు. గత నెల రోజులుగా భూ నిర్వాసితులు ఆ పెద్ద ఎత్తున ఆందోళన చేస్తున్నప్పటికీ ప్రభుత్వం నేటికీ స్పష్టంగా పరిహారాన్ని ప్రకటించకపోవడం ఎమిటని ప్రశ్నించారు . సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టి సాగర్ రాష్ట్ర నాయకులు ఆర్ వెంకట్ రాములు మాట్లాడారు. బహిరంగ మార్కెట్ ధర కనుగొనంగా పరిహారం అందించాలని అప్పుడే భూనిర్వాసితులు న్యాయం జరుగుతుందని అన్నారు. భూ నిర్వాసితుల పక్షాన సిపిఎం పార్టీ చిత్తశుద్ధితో పనీ చేస్తుందని ప్రభుత్వంపై పట్టుదలతో పోరాటం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భూ నిర్వాసితుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు వెంకట్రామరెడ్డి అధ్యక్షులు మచ్చేందర్ , తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్, సిఐటియు జిల్లా కార్యదర్శి బాల్ రామ్ ,రైతు సంఘం జిల్లా కార్యదర్శి అంజిలయ్య గౌడ్,సిఐటియు జిల్లా నాయకులు ఆంజనేయులు గోవిందరాజు, జోషి తదితరులు పాల్గొన్నారు. భూ నిర్వాసితుల సంఘం నాయకులు సింగారం హనుమంతు ,అంజి, అంజప్ప తదితరులు పాల్గొన్నారు

# హైదరాబాద్‌లో ఘనంగా ప్రారంభమైన హిటెక్స్ స్పోర్ట్ ఎక్స్‌పో ఇండియా 2025




నివాస్ న్యూస్ ప్రతినిధి హైదరాబాద్.రాష్ట్ర క్రీడల శాఖ మంత్రి డా. వాకిటి శ్రీహరి ఎక్స్పోకు శుభారంభం హైదరాబాద్‌లో ఈ రోజు నిర్వహించిన "హిటెక్స్ స్పోర్ట్ ఎక్స్‌పో ఇండియా 2025" కార్యక్రమాన్ని రాష్ట్ర క్రీడల శాఖ మంత్రివర్యులు డాక్టర్ శ్రీ వాకిటి శ్రీహరి ఘనంగా ప్రారంభించారు. క్రీడల అభివృద్ధి, ఆధునిక క్రీడా సాంకేతిక పరిజ్ఞానం, క్రీడాకారులకు లభించే అవకాశాలపై దృష్టి సారిస్తూ ఈ ఎక్స్పోను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి క్రీడల ప్రాధాన్యతను విశదీకరిస్తూ, యువత క్రీడల వైపు మరింత ఆసక్తి కనబరచాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శ్రీ శివసేన రెడ్డి పాల్గొన్నారు.

# మక్తల్ ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన అసిస్టెంట్ కలెక్టర్



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.మక్తల్ ప్రభుత్వ ఆసుపత్రిని అసిస్టెంట్ కలెక్టర్ ప్రణీత్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రి సిబ్బందిని పిలిచి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అవుట్పేషెంట్ల సంఖ్య, డెలివరీ కేసులు సాధారణ, సిజేరియన్., జిల్లా కేంద్రానికి పంపిన కేసుల గురించి ఆయన ఆరా తీశారు. ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చారు.

## ప్రతి ఏడాది ఉపాధ్యాయ పోస్టులు భర్తీ నిర్వహిస్తామని ఐటి శాఖ మంత్రి



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 22

ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి ప్రతి ఏడాది డీఎస్సీ నిర్వహిస్తామని ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్పష్టం చేశారు. విద్యాశాఖ ఉన్నతాధికారులతో మంత్రి లోకేష్.. రాష్ట్ర సచివాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.

# జాతీయస్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన విద్యార్థులను అభినందించిన ఐటీడీప ప్రాజెక్ట్ అధికారి బి రాహుల్ ఐఏఎస్.

నివాస్ న్యూస్ భద్రాచలం





రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలలో మోడల్ స్పోర్ట్స్ స్కూల్ కిన్నెరసాని విద్యార్థులు బంగారు పతకం కైవసం చేసుకొని జాతీయస్థాయి క్రీడలకు ఎంపిక కావడం చాలా సంతోషకరమని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ అన్నారు. శుక్రవారం నాడు తన చాంబర్లో 15 సంవత్సరాల లోపు వాలీబాల్ క్రీడలలో బంగారు పతకం సాధించిన విద్యార్థులను ఆయన ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మోడల్ స్పోర్ట్స్ స్కూల్ కిన్నెరసాని విద్యార్థులు రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో ఆగస్టు 19 తేదీన జరిగిన స్కూల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అండర్-15 ఎస్.జి.ఎఫ్.ఐ రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొని బంగారు పతకంతో పాటు విజేతగా నిలిచి ట్రోఫీని కైవసం చేసుకున్నారని ఆయన అన్నారు ఈ పోటీలలో జాతీయ స్థాయికి ఎంపికైన 9వ తరగతి విద్యార్థులు రిషివర్మ వెంకన్న బాబు,జాతీయస్థాయిలో రాణిస్తే అంతర్జాతీయ స్థాయి క్రీడలు చైనాలో జరిగే ప్రపంచ వాలీబాల్ కప్ కు హాజరవుతారని అన్నారు. గిరిజన విద్యార్థిని విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని,క్రీడలు మానసిక ఉల్లాసాన్ని అందిస్తాయని అన్నారు.ఈ జోష్‌తో ఈనెల 26, 27న పూణేలో జరిగే జాతీయ స్థాయి సెలెక్షన్ ట్రయల్స్‌లో ప్రతిభ కనబరిచి, ప్రపంచ వాలీబాల్ కప్ పోటీలలో కూడా పాల్గొనే స్థాయికి ఎదగాలని అందుకు క్రీడా కోచులు, పీఈటీలు విద్యార్థులకు మంచి క్రమశిక్షణతో సాధన చేయించాలని ఆయన అన్నారు.రాష్ట్ర స్థాయిలో విద్యార్థులను ప్రతిభ కనబరచడానికి కృషి చేసిన పీడీ సుబ్రహ్మణ్యం, పీఈటీ అంజయ్య, వాలీబాల్ కోచ్ వాసులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిణి మణెమ్మ, ఏసీఎంఓ రమేష్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు యన్.చందు,వార్డెన్ పోలేబోయిన వెంకటేశ్వర్లు, పీడీలు బాల సుబ్రహ్మణ్యం, పీఈటీ అంజయ్య,కోచ్ వాసు,తదితరులు పాల్గొన్నారు.

# బంజారాల సాంస్కృతిక వారసత్వ సంపద ' తీజ్ "

బంజారా సంస్కృతి, సాహిత్యలను గొప్పగా చాటిన చెప్పిన వికాస్ నగర్ తీజ్ ఉత్సవాలు..





హనుమకొండ, ఆగస్టు 22, నివాస్ న్యూస్ ప్రతినిధి:-

గొప్పగా పూసిన తీజ్ మొలకలు. భక్తిశ్రద్ధలతో తీజ్ ను నిమజ్జనానికి సాగనంపిన బంజారా ఆడపడుచులు. నవరాత్రి తీజ్ ఉత్సవాలలో ఉట్టిపడిన భక్తిశ్రద్ధలు, అలరించిన బాల బాలికల ఆడపడుచుల నృత్యాలు. పాల్గొన్నా మేధావులు ఉద్యోగులు, విద్యార్థులు ముఖ్యంగా బంజారా మహిళలు, 21 అర్ధరాత్రి వడ్డేపల్లి చెరువులో నిమజ్జనం పూర్తి చేసుకుని ముగిసిన తీజ్ ఉత్సవాలు. నవరాత్రి తీజ్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించడానికి సహకరించిన బంజారా ముద్దు బిడ్డలకు కృతజ్ఞతలు తెలిపిన ఉత్సవ కమిటీ నాయకులు వి ఎన్ నాయక్, జాటోత్ కిషన్ నాయక్, వంకుడోత్ వీరన్న నాయక్. ఈనెల 12న ప్రారంభమైన హన్మకొండ లోని వికాస్ నగర్ బంజారా తీజ్ నవరాత్రి ఉత్సవాలు 21 అర్ధరాత్రి 11:30 గంటలకు వడ్డేపల్లి చెరువులో తేజ్ మొలకలతో కూడిన తీజ్ బుట్టిలను బంజారాల సాంప్రదాయం ప్రకారం నిమజ్జనం చేయడంతో తీజ్ ఉత్సవాలు ముగిసినాయి. వికాస్ నగర్ బంజారా తీజ్ నవరాత్రి ఉత్సవాలలో హనుమకొండ పట్టణంలోని వేలాది బంజారా ఆడపడుచులు తమ కుటుంబ సభ్యులతో సహా తీజ్ ప్రాంగణానికి చేరుకొని తమ సాంప్రదాయ సాంస్కృతిక వారసత్వంగా వస్తున్న తీజ్ పండుగను కనివిని ఎరుగని రీతిలో సాంస్కృతిక ఉత్సవాలతో ఆటపాటలతో ఎంతో ఉత్సాహంగా నిర్వహించుకుని తమ ఐక్యతను ఉనికిని హనుమకొండ పట్టణంలో చాటుకోవడం చెప్పుకోదగ్గ విషయం. తరతరాలుగా బంజారాల వారసత్వంగా వస్తున్న బంజారాల బాలికల ఆడపడుచుల పండుగ తండాలలో శ్రావణమాసంలో నిర్వహిస్తుంటారు. తీజ్ ఉత్సవాలు నిర్వహించే తొమ్మిది రోజులు భక్తిశ్రద్ధలతో పెండ్లి కానీ బంజారా ఆడపిల్లలు వారి తల్లిదండ్రులతో కలిసి బంజారాల దేవి దేవతలు అయిన మేరామా యాడి సంత్ శ్రీ సేవాలాల్ మహారాజును పూజించి కొలుస్తారు. ఈ సందర్భంగా థీన్ మొలకలు పచ్చగా మొలసినట్లుగానే వర్షాలు బాగా పడి పాడి పంటలు పండాలని ప్రజలందరూ సుఖశాంతులతో జీవించాలని పెండ్లి కానీ ఆడపిల్లలు వారికి మంచి తోడు దొరకాలని బంజారా దేవి దేవతలను కొలుస్తారు. అదే సాంప్రదాయాన్ని తండాల నుండి ఉద్యోగరీత్యా ఉన్నత విద్యా వ్యాపార రీత్యా పట్టణాలలో స్థిరపడిన బంజారా బిడ్డలు తమ సాంస్కృతిక పండుగ అయిన తేదీను పట్టణాలలో జరుపుకొని తమ ఐక్యతను చాటుకుంటున్నారు. అందులో భాగంగానే వికాస్ నగర్ తీజ్ ఉత్సవాలు హన్మకొండ పట్టణ ప్రజలను ఆకట్టుకున్నాయి. వికాస్ నగర్ బంజారా తీజ్ ఉత్సవాలలో హనుమకొండ పట్టణంలోని వివిధ కాలనీలో ఉంటున్న ఉద్యోగులు విద్యార్థులు మేధావులు ముఖ్యంగా బంజారా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసినందుకు విద్యుత్ శాఖ మునిసిపల్ సిబ్బందికి పోలీస్ శాఖ సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బంజారా తీజ్ ఉత్సాహ కమిటీ నాయకులు విఎన్ నాయక్, జాటోత్ కిషన్ నాయక్, వాంకుడోత్ వీరన్న నాయక్ ఉత్సవంలో ఏసీబీ నందిరాం నాయక్, ఆర్ డి ఓ వెంకన్న నాయక్, మదన్ నాయక్, గుగులోత్ వీరమ్మ గోపి సింగ్ నాయక్, పోరిక అర్పిత, ధరంసోత్ అనసూయ, బానోత్ సోనీ, జాటోత్ భాగ్యమ్మ, లావుడియా రాజునాయక్, భుక్య శ్రావణ్ నాయక్, మూడు రమేష్ నాయక్, బానోత్ వెంకన్న నాయక్, అజ్మీర వెంకట్ నాయక్, బానోత్ భాస్కర్ నాయక్, బానోత్ లక్ష్మణ్ నాయక్, పోరిక రామన్న నాయక్, హట్కర్ శంకర్ నాయక్, అజ్మీర పర్తి నాయక్, బానోత్ ఈరియా నాయక్, దారంసోత్ జగ్రాం నాయక్, గుగులోత్ గోపి సింగ్ నాయక్ తదితరులు భారీ సంఖ్యలో బంజారా మహిళలు పాల్గొన్నారు....

# 2 బి హెచ్ కె అత్యవసరాల సమస్యలను వెంటనే పరిష్కరించాలి .... జిల్లా కలెక్టర్ మను చౌదరి... అదనపు కలెక్టర్ రాధిక గుప్తా







మేడ్చల్ కీసర ఆగస్టు 22 (నివాస్ న్యూస్ ప్రతినిధి) మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి, కీసర మండలం దమ్మాయిగూడలోని అహ్మద్ గూడ 2బిహెచ్‌కే కాలనీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అత్యవసరంగా పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.శుక్రవారం కలెక్టరేట్ విసి హాల్‌లో అదనపు కలెక్టర్ రాధిక గుప్తాతో కలిసి సమీక్ష నిర్వహించిన కలెక్టర్, స్థానికుల డిమాండ్ మేరకు కాలనీలో జీరో ఎన్రోల్మెంట్ పాఠశాలను ప్రైమరీ స్కూల్‌గా మార్చే ప్రతిపాదన పంపాలని విద్యాశాఖకు సూచించారు. అలాగే బస్తీ దవాఖానా, అంగన్‌వాడీ సెంటర్ ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, శిథిలావస్థలో ఉన్న కేంద్రాలను ఇక్కడికి మార్పు చేయాలని తెలిపారు. 24 బ్లాకులలో రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏర్పాటుతో చిన్న సమస్యలను స్థానికంగా పరిష్కరించుకునేలా చర్యలు తీసుకోవాలని, అసోసియేషన్‌కు బ్యాంక్ ఖాతా ప్రారంభించాలని కోఆపరేటివ్ అధికారికి ఆదేశించారు. అదేవిధంగా కాలనీ సమీపంలో రేషన్ షాపు ఏర్పాటు, డ్రైనేజి, వర్షపు నీటి పారుదల, రూఫ్ డ్యామేజీ మరమ్మత్తులు, పిల్లల ఆట స్థలం అభివృద్ధి, లిఫ్ట్ సమస్య పరిష్కారం వంటి పనుల ప్రతిపాదనలు పంపాలని జిహెచ్ఎంసి హౌసింగ్ ఈఈని ఆదేశించారు.విద్యుత్ శాఖకు పోల్స్, ట్రాన్స్‌ఫార్మర్లకు కేసింగ్ లేదా ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని, కాలనీ వాసులకు గృహజ్యోతి పథకం అమలు చేయాలని సూచించారు. రోడ్డు మలుపుల్లో ఫ్లాష్ లైట్లు, స్పీడ్ బ్రేకర్లు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆర్ అండ్ బి శాఖకు, పారిశుద్ధ్య కార్మికుల ద్వారా రోజూ చెత్త సేకరణ, స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్‌కు ఆదేశాలు ఇచ్చారు.ఉపాధి అవకాశాల కోసం బ్యాంకు రుణ మేళా నిర్వహించి, దరఖాస్తులు స్వీకరించాలని ఎల్డిఎంను కోరారు. అన్ని శాఖలు జాప్యం లేకుండా పనులు పూర్తి చేసి, ప్రజల సమస్యలను త్వరిగతిన పరిష్కరించాలని కలెక్టర్ మను చౌదరి ఆదేశించారు. ఈ సమావేశంలో డిఈఓ విజయ కుమారి, డిఎంహెచ్ఓ ఉమాగౌరి, డిఎస్ఓ శ్రీనివాస్ రెడ్డి, డిడబ్ల్యుఓ శారద, జిల్లా హౌసింగ్ అధికారి రమణ మూర్తి, జిహెచ్ఎంసి ఈఈ, ఆర్ అండ్ బి అధికారి, దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్ వెంకట్ రెడ్డి, డిసిఓ తదితరులు పాల్గొన్నారు.

# నన్ను చూసే ఓటేయండి తమిళనాట విజయ్ నినాదం !



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్ట్ 22**

తమిళ హీరో విజయ్ .. రాజకీయాల్లోనూ హీరోయిజమే చూపించాలని డిసైడయ్యారు. దానికి తగ్గట్లుగా ఆయన చేసిన ప్రకటన వైరల్ అవుతోంది. పార్టీ రెండో ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మధురై జిల్లాలోని పరపతిలో భారీ బహిరంగసభ ఏర్పాటు చేశారు. ఇందులో ఆయన ఓ ప్రకటన చేశారు. పార్టీ అభ్యర్థుల జాబితాను ప్రకటిస్తున్నానని చెప్పి..అన్నీ తన పేర్లనే ప్రకటించుకున్నారు. అంటే.. అన్ని చోట్లా తమిళనాడు అంతటా ఉన్న 234 నియోజకవర్గాలకు నేను అభ్యర్థిని. అలా ఆలోచించి, మీరందరూ ఓటు వేయాలని ప్రజలను కోరారు. కొంత మంది నటుల మాదిరిగా మార్కెట్ పోయాక రాజకీయాల్లోకి రాలేదన్నారు. తాను అన్నింటికి సిద్ధంగా ఉన్నానని తాను ఎంత చేసినా ప్రజల కృతజ్ఞతా రుణం నేను తీర్చుకోలేనన్నారు. నా పని ప్రజల కోసం పనిచేయడమని చెప్పుకున్నారు. తన పార్టీ విజయం ఓ చారిత్రక నిర్ణయంగా విజయ్ చెప్పుకొచ్చారు. 1967లో డీఎంకే, 1977లో అన్నాడీఎంకేలతో ఎలా మార్పు వచ్చిందో 2026 అసెంబ్లీ ఎన్నికలలో కూడా టీవీకే అలాంటి మార్పు తెస్తుందన్నారు. ఈ సభలో విజయ్ బీజేపీతో పొత్తు పెట్టుకునే ప్రసక్తే ఉండదని తేల్చారు. డీఎంకేను రాజకీయ శత్రువుగా.. బీజేపీని భావజాల శత్రువుగా చెప్పారు.

# 12 ఏళ్ల సహస్ర హత్య కేసును ఛేదించిన పోలీసులు

## పదవ తరగతి విద్యార్థే హంతకుడు?



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్ట్ 22**

హైదరాబాద్ కూకట్‌పల్లిలో 12 ఏళ్ల సహస్ర హత్య కేసు ను పోలీసులు చేదించడం తోపాటు..కీలక ఆధారాల ను వెలికి తీశారు. పదో తరగతి విద్యార్థి బాలికను హత్య చేసినట్లు పోలీసులు దర్యాప్తులో వెల్లడైనట్లు సమాచారం. ఈ నెల 18న మధ్యాహ్నం సమయంలో ఇంట్లో చోరీ కోసం వెళ్లి బాలిక ఉండడం తో హత్య చేసినట్లు గుర్తించారు. చోరీ ఎలా చేయాలో ముందే పేపర్ పై రాసుకున్నాడు నిందితుడు, బాలుడు రాసుకున్న పేపర్ ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సహస్ర ఇంట్లోకి ప్రవేశిం చడం, దొంగతనం చేయ డం, ఆపై తప్పించుకోవడం వరకు అన్నీ చీటీలో రాసుకున్నట్లు పోలీసులు గుర్తించారు. వచ్చిన ఇంగ్లీషులో రాసిన ఆ లేఖలో, సహస్ర ఇంట్లో ఉన్న ఎంఆర్ఎఫ్ బ్యాట్ కోసం వెళ్ళానని పోలీసులను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేశాడని అధికారులు వెల్లడించారు. హత్య జరిగిన రోజు కూడా బాలుడు పోలీసుల ముందుకు వచ్చి కథలు చెప్పాడు. “సహస్ర ఇంట్లోం చి నాన్నా.. నాన్నా అని అరుపులు వినిపించాయి” అని చెప్పిన బాలుడు, మరొకరు హత్య చేసినట్లు గా అనుమానాలు కలిగిం చాడు. దీని ఆధారంగా మొదట విచారణను ఇతర కోణాల్లో కొనసాగించిన పోలీసులు, తరువాత మలుపు తిప్పారు. శుక్రవారం ఉదయం మరోసారి ఆధారాలు సేకరించడానికి ఎస్ఓటి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. పక్క భవనం నుంచి సులభంగా సహస్ర ఇంట్లోకి దూకవచ్చని గుర్తించారు. దీంతో పక్క భవన నివాసు లందరినీ ప్రశ్నించారు. వర్క్ ఫ్రమ్ హోమ్ చేస్తున్న సాఫ్ట్వేర్ ఇంజనీర్ కీలక సాక్ష్యాలు ఇచ్చాడు. హత్య జరిగిన రోజు తన గది పక్కనే బాలుడు 15 నిమిషాలు దాక్కొని ఉన్నా డని, ముఖం గుర్తుపడుతా నని చెప్పడంతో పోలీసులు అనుమానాలు బలపడ్డా యి.అనుమానాలపై స్కూల్‌కు వెళ్లిన ఎస్వోటీ పోలీసులు బాలుడిని పక్కకు పిలిచి ప్రశ్నించారు. మొదట తనకు సంబంధం లేదని, హత్య చేయలేదని తప్పుదారి పట్టించాడు. అనంతరం బాలుడు ఇంటికి తీసుకెళ్ళి తల్లి దండ్రుల సమక్షంలో ఇంట్లో తనిఖీలు జరిపారు. ఆ సమయంలో రక్తంతో తడిసిన దుస్తులు, కత్తి, అలాగే “మిషన్ డాన్” పేరుతో రాసుకున్న చీటీ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అంతేకాకుండా OTTలో చూసిన సిరీస్ ప్రభావంతో హత్య, దొంగతనం, ఎస్కేప్ ప్లాన్ తయారు చేసినట్లు తెలిసింది. హత్యకు రెండు రోజుల ముందే కాగితం మీద పూర్తి “ప్లాన్ ఆఫ్ యాక్షన్” రాసుకున్న బాలుడు, గ్యాస్ లీక్ చేసి తప్పించుకోవాలన్న ఆలోచన కూడా చేసినట్లు దర్యాప్తులో వెలుగులోకి వచ్చింది. ఈ కేసు ఛేదనలో ఎస్ ఓ టి కూకట్‌పల్లి పోలీసులు కలిసి 300 మందిని విచారించారు. దీంతో సహస్ర హత్యకు బాలుడే బాధ్యుడని పోలీసులు తేల్చారు. దొంగతనం కోసం ప్రణాళిక వేసి, సహస్రను అడ్డం వచ్చినందుకు హత్య చేసినట్లు నిర్ధారించారు.

# భారతి ఎయిర్టెల్ పిటిషన్ పై హైకోర్టు విచారణ




**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 22**

భారతి ఎయిర్‌టెల్ పిటిషన్‌పై హైకోర్టు విచారణ. విద్యుత్ స్తంభాలకు లైసెన్స్ ఉన్న కేబుళ్లకే అనుమతి ఇవ్వాలని ఆదేశం. ప్రజల ప్రాణాలతో ఆటలు ఆడొద్దని హైకోర్టు తీవ్రంగా హెచ్చరిక. విద్యుత్ ప్రమాదాలపై బాధ్యత వదులుకోవడం తగదని వ్యాఖ్యలు.

# పోలీస్ సిబ్బంది కుటుంబాల సంక్షేమానికి కృషిసీపీ అంబర్ కిషోర్ ఝా,



**రామగుండం నివాస్ న్యూస్ ఆగస్ట్ 22**

రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల జోన్ రామకృష్ణపూర్ పోలీస్ స్టేషన్ లో ఎఎస్ఐ గా విధులు నిర్వహిస్తూ ఎం. వెంకట్ రెడ్డి, ఎఎస్ఐ (70 ) అనారోగ్యంతో మరణించగా ఆయన భార్య శ్రీలత కి భద్రత ఎక్స్గ్రేషియా 8,00,000/- రూపాయల చెక్ ను శుక్రవారం రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా శుక్రవారం కమిషనర్ కార్యాలయంలో అందించారు. ఈ సందర్భంగా మరణించిన ఏఎస్ఐ వెంకటరెడ్డి, కుటుంబ సభ్యుల స్థితిగతులను సిపి అడిగి తెలుసుకున్నారు. వారి కుటుంబానికి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ప్రభుత్వ పరంగా అందాల్సిన ఇతర బెనిఫిట్లను తక్షణమే అందజేసేవిదంగా చూస్తామని తెలియజేశారు. పోలీస్ సిబ్బంది కుటుంబాల సంక్షేమం పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబర్చడం తో పాటు వారి కుటుంబాలకి అండగా ఉంటామని సీపీ అన్నారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ మల్లారెడ్డి, ఏఓ శ్రీనివాస్, రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లాకుంట పోచలింగం పాల్గొన్నారు.

# ఏపీ హైకోర్టులో 8 మంది ఏజీపీలు నియామకం

**GOVERNMENT OF ANDHRAPRADESH**
**ABSTRACT**

**LAW OFFICERS –HIGH COURT OF ANDHRA PRADESH** - Appointment to the post of Assistant Government Pleaders in the Hon'ble High Court of Andhra Pradesh – Orders – Issued.

**LAW (G) DEPARTMENT**

**G.O.RT.No. 333** **Dated: 21-08-2025**

**Read the following:-**

1. G.O.Ms.No.187, Law, dated: 06.12.2000.
2. G.O.Rt.No.136, Law (G) Department, dated:17.05.2018.
3. Letter received from the Advocate General for the State of Andhra Pradesh, High Court Buildings, Nelapadu, Amaravati vide Lr.No.521/2025 dated: 17.07.2025.

**ORDER:**

Under instruction 4 of the A.P. Law Officers (Appointment and Conditions of Service) Instructions, 2000, Government of Andhra Pradesh in consultation with the learned Advocate-General for the State of Andhra Pradesh hereby appoints the following Advocates as Assistant Government Pleaders in the Hon'ble High Court of Andhra Pradesh for a period of three (3) years from the date of assumption of charge of the postor till the termination of their services whichever is earlier:

| Sl.No. | Name of the Advocate |
|---|---|
| 1. | Sri Challa Sreenivas |
| 2. | Ms KandakatlaUjwala Devi |
| 3. | Ms Bokka Sameera |
| 4. | Sri Paladugu Ganesh |
| 5. | Sri Rudra Mallikarjuna Rao |
| 6. | Sri uppalapati Lova Raju |
| 7. | Sri Gajula Naveen |
| 8. | Sri I. Sai Gopi Manoj Krishna |

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్ట్ 22**

ఏపీ హైకోర్టులో 8 మంది అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్లను ప్రభుత్వం నియమించింది. వీరు అడ్వకేట్ జనరల్ పర్యవేక్షణలో విధులు నిర్వర్తిస్తారు. వీరు 3 సం.ల పాటు పదవిలో ఉంటారని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# కాళేశ్వరం రిపోర్టుపై స్టేకు హైకోర్టు నో!

## మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరణ బిల్లును అసెంబ్లీలో ప్రవేశ పెట్టడానికి చట్టపరమైన అడ్డంకులు తొలగిపోయినట్లే




**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 22**

కాళేశ్వరం అవకతవకలపై జస్టిస్ పీసీ ఘోష్ ఇచ్చిన నివేదికను రద్దు చేయాలని కేసీఆర్, హరీష్ రావు దాఖలు చేసిన పిటిషన్లపై మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు తెలంగాణ హైకోర్టు నిరాకరించింది. గురువారం జరిగిన విచారణలో…ఆ నివేదికను అసెంబ్లీలో పెట్టిన తర్వాత చర్యలు తీసుకుంటారా.. ముందే చర్యలు తీసుకుంటారా అన్నదానిపై క్లారిటీ కావాలని హైకోర్టు అడిగింది. శుక్రవారం జరిగిన విచారణలో అసెంబ్లీలో పెట్టిన తర్వాత చర్చించి.. నిర్ణయం తీసుకుంటారని అడ్వకేట్ జనరల్ హైకోర్టుకు తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో నివేదికలపై తదుపరి చర్యల విషయంలో మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాల్సిన అవసరం లేదని.. హైకోర్టు స్పష్టం చేసింది. దీంతో కేసీఆర్, హరీష్ రావులకు ఊరట లభించనట్లు అయింది. ఈ నివేదికను అసెంబ్లీలో ప్రవేశపెడతామని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అందరికీ కాపీలు ఇస్తామని.. సమగ్రంగా చర్చిస్తామని సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే ప్రకటించారు. శాసనసభలోనే బిల్లు పెట్టాలనుకుంటున్నందుకు ఈ నివేదికపై మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరించింది. జస్టిస్ ఘోష్ కమిషన్‌కు చట్టబద్ధత లేదనుకుంటే కేసీఆర్, హరీష్ రావు తమకు నోటీసులు జారీ చేసినప్పుడే హైకోర్టుకు వెళ్లాల్సిందని న్యాయనిపుణులు చెబుతున్నారు. కమిషన్ ముందుకు హాజరై తమ వాదనలు వినిపించిన తర్వాత.. రిపోర్టు వ్యతిరేకంగా వచ్చిందని.. ఆ రిపోర్టు చట్టబద్ధతపై ప్రశ్నించడం వ్యూహాలోపమేనని భావిస్తున్నారు. ఇప్పుడు ఆ బిల్లును అసెంబ్లీలో ప్రవేశ పెట్టడానికి చట్టపరమైన అడ్డంకులు తొలగిపోయినట్లే అనుకోవచ్చు..

# కార్పొరేటర్ లావుడియా రవి నాయక్ రాజు నాయక్ తీజ్ కమిటీ ఆధ్వర్యంలో తీజ్ ముగింపు సందర్భంగా...

## ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు, మాజీ మినిస్టర్ ఎర్రబెల్లి దయాకర్ రావు , మాజీ ఎంపీ సీతారాం నాయక్, రాకేష్ రెడ్డి ,మాజీ కార్పొరేటర్ కల్పన సింగ్ లాల్, పాల్గొన్నవారు





**హనుమకొండ జిల్లా 22 నివాస్ న్యూస్ ప్రతినిధి:-**

హనుమకొండ జిల్లా గుండ్ల సింగారం బాలాజీ బంజారా కాలనీ లో తీజ్ ఉత్సవాలు చివరి రోజు అంగ రంగ వైభవంగా తీజ్ బుట్టలను నిమజ్జనం చేయడం జరుగుతుంది బంజారా ముద్దుబిడ్డల ఆధ్వర్యంలో రాష్ట్రంలోనే అతిపెద్ద ఎత్తున జరుపుకునే పండుగ తీజ్ పండుగ 1500 మంది కుటుంబాలచే ఒకే చోట ప్రతి ఏటా గుండ్ల సింగారం బాలాజీ బంజారా కాలనీ సేవాలాల్ ప్రాంగణంలో ప్రతిరోజు వివిధ కార్యక్రమాలతో పాటు ఆటపాటలతో జరుపుకునే పండుగ ఏక్ జాత్-ఏక్ వాత్ -ఏక్ వాట్ గ్రేటర్ వరంగల్ లోని బాలాజీ బంజారా కాలనీ బంజారా కుటుంబాలు ఒకే వేదికపై మన సంస్కృతి సాంప్రదాయాలను విశ్వవ్యాప్తిగా చేస్తూ రాష్ట్రస్థాయి జాతీయస్థాయిలో గోర్ బంజారా పవిత్ర పండుగ తీజ్ ఉత్సాహాల కమిటీ కార్పొరేటర్ లావుడియా రవి నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ముఖ్య అతిథులు వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు , మాజీ మినిస్టర్ ఎర్రబెల్లి దయాకర్ రావు , మాజీ ఎంపీ ప్రొఫెసర్ సీతారాం నాయక్, సీనియర్ నాయకుడు ఏనుగుల రాకేష్ రెడ్డి , మాజీ కార్పొరేటర్ బానోత్ కల్పన సింగ్ లాల్, శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ తీజ్ ఉత్సవాల జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడియా రాజు నాయక్ , ముఖ్య సలహాదారులు పోరిక ఈశ్వర్ సింగ్, నునావత్ జవహర్ లాల్ ,మూడవత్ రామ్ చందర్ నాయక్, గుగులోతు హనుమంతు నాయక్ ,భూక్య మోహన్ నాయక్ , మాలోతు రాజు పులి, గుగులోతు శ్రీనివాస్, అజ్మీర వెంకటేష్ ,శ్రీను ,ఈశ్వర్, మురళి, రాజేందర్ ,నగేష్ ,ప్రమోద్, నునావత్ రవి ,వెంకట్, విక్రం సింగ్, మోహన్, ధర్మానాయక్ ,వెంకయ్య నాయక్, ఈశ్వర్ సింగ్ ,చోక్లా నాయక్ ,గులాబ్ సింగ్, రవీందర్, యాకూబ్ ,పవన్, లాలూ నాయక్ ,కిషన్ నాయక్, మంజీ నాయక్ ,శ్రీనివాస్, తిరుపతి నాయక్, శంకర్ నాయక్, శ్రీనివాస్, వెంకన్న , బానోత్ హరిలాల్ ,రాందాస్, పాన్య నాయక్, రమేష్ నాయక్, రాజు నాయక్ ,దేవ్ సింగ్ నాయక్, బాలు నాయక్, రవినాథ్ ,జాట్ మాల్ నాయక్, పతాన్ నాయక్, తారాచంద్ ,హరి సింగ్ నాయక్, బిక్షపతి, సుమన్, రాజు ,తిరుపతి , అమ్మాయిలు మహిళలు పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు మీడియా మిత్రులు మొదలైన వారు పాల్గొనడం జరిగింది ఇందులో వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు తీజ్ ఉత్సాహాలను గుండ్ల సింగారం లో ఇంత పెద్ద ఎత్తున నిర్వహించడం చాలా సంతోషకరమైన విషయం బంజారా భవన్ తప్పకుండా శాంక్షన్ చేయిస్తానని మాట ఇవ్వడం జరిగింది వారం రోజులో శంకుస్థాపన చేయిస్తానని సభాముఖంగా తెలపడం జరిగింది శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ మరియు తీజ్ ఉత్సాహాలకు ఏదో ఒక రోజు గవర్నమెంట్ హాలిడే ప్రకటించేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి శాంక్షన్ చేయిస్తానని మాట ఇవ్వడం జరిగింది మా తీజ్ పండుగకు హాజరైన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపిన కమిటీ సభ్యులు.....

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్క





**ములుగు నివాస్ న్యూస్ ఆగస్టు 22**

శుక్రవారం రోజు ములుగు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ హాస్పటల్ లో ములుగు మండలం జగ్గన్న పేట గ్రామానికి చెందిన గుండెబోయిన చిన్న రాజయ్య కడుపు నొప్పి భరించలేక పురుగుల మందు తాగి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క ఈ సందర్భంగా మాట్లాడుతూ మృతుని కుటుంబానికి అండగా ఉంటామని వారి కుటుంబానికి భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో మంత్రి వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# తాత్కాలిక సదరం ధ్రువీకరణ పత్రాల ద్వారా దివ్యాంగులు, ఆరోగ్య పింఛన్లు పొందే అర్హులకు ఎప్పటిలాగే నెలనెలా పింఛను ఇవ్వాలని అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 22**

వారికి పంపిన నోటీసులను వెనక్కి తీసుకోవాలని స్పష్టం చేశారు. ‘అర్హులకు పింఛన్లు యథావిధిగా కొనసాగుతాయి. దివ్యాంగులెవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదు’ అని సూచించారు. గురువారం ఆయన సచివాలయంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లపై అధికారులతో సమీక్షించారు. గత ప్రభుత్వంలో అడ్డదారిలో సదరం సర్టిఫికెట్లు తీసుకుని.. పింఛను పొందుతున్నవారిపై ఇటీవల అధికారులు పునఃపరిశీలన చేశారు. ఈ వివరాలను సీఎం ముందు ఉంచారు. అన్నివిధాలా ఆరోగ్యంగా ఉన్నవారు, వైకల్యం లేనివారు కూడా పింఛను పొందుతున్నట్లు తమ పరిశీలనలో తేలిందని చెప్పారు. ప్రత్యేక వైద్యబృందాలను నియమించి అనర్హులకూ పింఛన్లు అందుతున్నాయనే విషయాన్ని నిర్ధారించామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. ‘నకిలీ పింఛన్లనే తొలగించాలి. అర్హులైన ఏ ఒక్క దివ్యాంగ పింఛనుదారుకూ పింఛను రద్దు కాకూడదు’ అని స్పష్టం చేశారు.

# సాగర్ 26 గేట్ల ద్వారా నీటి విడుదల

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

విజయపురిసౌత్ : నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు వరద ప్రవాహం కొనసాగుతుంది. శుక్రవారం సాయంత్రానికి శ్రీశైలం జలాశయం నుండి 4,31,678 క్యూసెక్కుల నీరు సాగర్‌కు వస్తుండగా సాగర్ 26 క్రస్ట్ గేట్లను 10 అడుగుల మేర ఎత్తి 3,54,718 క్యూసెక్కులను దిగువకు విడుదల చేస్తున్నారు. సాగర్ డ్యామ్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులకు కాగా ప్రస్తుతం 583.50 అడుగులవద్ద ఉంది. నీటి నిల్వ సామర్థ్యం 312.0450 టీఎంసీలు కాగా ప్రస్తుతానికి 293.1090 టీఎంసీల నిల్వ ఉంది.



# శ్రీవారికి ఓ అజ్ఞాత వ్యాపారవేత్త భారీ కానుక

## ఏకంగా 121 కిలోల బంగారం విరాళంఎక్స్‌లో తెలిపిన ఏపీ సీఎం చంద్రబాబు



తిరుమల నివాస్ న్యూస్ ఆగస్ట్ 22

తిరుమల శ్రీ వేంకటేశ్వరుడికి 121 కిలోల బంగారాన్ని విరాళంగా ఇవ్వడానికి ఒక ప్రముఖ పారిశ్రామికవేత్త ముందుకొచ్చారని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ఇలాంటి భారీ విరాళాలు తిరుమల తిరుపతి దేవస్థానం చేపట్టే వైద్యం. విద్య వంటి సేవలు ఇలా ఎన్నో సత్కార్యాలకు దోహదం చేస్తాయని తెలిపారు. పీ4 కార్యక్రమానికి వస్తున్న స్పందన వల్ల తనకు ఎంతో సంతృప్తినిస్తోందని 'ఎక్స్?' వేదికగా గురువారం వెల్లడించారు.

'పరోపకారం పరమ ధర్మమని భారతీయ సంస్కృతి చెబుతోంది. సమాజానికి సేవ చేయడం మన ధర్మం. అందుకే మనది పుణ్యభూమి. నలుగురూ బాగుండాలనే నాడు 'జన్మభూమి' కార్యక్రమం చేపట్టి మార్పునకు శ్రీకారం చుట్టాను. డబ్బు సంపాదించడం కంటే, దాన్ని తిరిగి సమాజానికి ఖర్చు చేయడమే ఎక్కువ తృప్తి, నిజమైన సంతోషాన్ని ఇస్తుందనడంలో సందేహం లేదు. ఇదో గొప్ప ఆదర్శంగా నిలిచి ఎన్నో మార్పులకు నాంది పలకాలని ఆకాంక్షిస్తున్నాను' అని ఏపీ సీఎం చంద్రబాబు చెప్పారు.

ఇటీవల తిరుమల శ్రీవారి భక్తుడు ఓ కంపెనీ స్థాపించి విజయవంతమయ్యారు. దానిలో 60 శాతం వాటా అమ్మితే ఆయనకు సుమారు రూ.6-7 వేల కోట్ల డబ్బు వచ్చింది. ఈ సంపద అంతా స్వామివారు ఇచ్చిందేనన్న ఆలోచనతో తిరుమలేశుడికి 121 కిలోల బంగారం ఇచ్చేందుకు ముందుకొచ్చారు' అని సీఎం వెల్లడించారు. శ్రీవారు నిత్యం 120 కిలోల ఆభరణాలు ధరిస్తారు. ఈ భక్తుడు కూడా సుమారు అంతే స్వర్ణాన్ని కానుకగా సమర్పించారు. దీని విలువ రూ.140 కోట్ల పైనేనని అంచనా వేస్తున్నారు.

రికార్డు స్థాయిలో అమ్ముడైన లడ్డూలు : ఈ ఏడాది తిరుమలలో జులై 12న రికార్డు స్థాయిలో 4,86,134 లడ్డూలు అమ్ముడుపోయాయి. గత సంవత్సరం ఇదే రోజు 3.24 లక్షలు విక్రయించగా అది 35 శాతం వరకు పెరగడం విశేషం. దీంతో ఆ ఒక్కరోజులోనే లడ్డూల విక్రయం ద్వారా రూ.2.43 కోట్లు సమకూరింది. గత ఏడాది జులై నెలలో లడ్డూల ఉత్పత్తి (చిన్నవి 160-180 గ్రాములు) 1,04,57,550 ఉండగా ఈ ఏడాది జులైలో 1,25,10,300కు పెరిగింది. జులై నెలలో 1,04,03,719 లడ్డూలు అమ్ముడుపోగా ఈ ఏడాది జులైలో 1,24,40,082 అమ్ముడుపోయాయి. దీంతోపాటు భక్తుల రద్దీ పెరిగినప్పుడు సరిపడా అవసరాల కోసం బఫర్ స్టాక్ కింద 4 లక్షలు పెట్టుకున్నారు.

# రేవంత్ రాజకీయం - కేటీఆర్ విలవిల !



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 22

తెలంగాణ రాజకీయాల్లో రేవంత్ రెడ్డి రాజకీయానికి ఎదురు లేకుండా పోతోంది. ఆయన పన్నే వ్యూహాల ముందు అంతా తేలిపోతున్నారు. ఆయనకు ప్రత్యర్థిగా చెప్పుకునే కేటీఆర్ అసలు రేవంత్ రాజకీయానికి దరిదాపుల్లోకి రాలేకపోతున్నారు. రేవంత్ పై తిట్లందుకోవడం.. సోషల్ మీడియాలో ఫేక్ ప్రచారాలు చేయించడమే రాజకీయమని ఆయన అనుకుంటున్నారు. కానీ రేవంత్ ఎలా దెబ్బకొట్టాలో అలా దెబ్బకొడుతున్నారు. ఆ దెబ్బల్ని బీఆర్ఎస్, కేటీఆర్ కాచుకోలేకపోతున్నారు. అసహనంతో మరిన్ని తిట్లు తిడుతున్నారు కానీ.. తమకు జరిగిన నష్టాన్ని ఎలా పూడ్చుకోవాలో అర్థం చేసుకోలేకపోతున్నారు.

బీఆర్ఎస్ సెంటిమెంట్ రాజకీయాలపై చావు దెబ్బ

రేవంత్ రెడ్డికి అలా కలసి వచ్చిందో.. లేకపోతే ఆయనే అలా ప్లాన్ చేశారో కానీ.. ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా సుదర్శన్ రెడ్డిని ఇండీ కూటమి ఖరారు చేయడం బీఆర్ఎస్‌కు పెద్ద సమస్యగా మారింది. రేవంత్ ఒకే సారి ప్రెస్ మీట్ పెట్టి %ొ% తెలుగు బిడ్డ సుదర్శన్ రెడ్డికి అన్ని తెలుగు పార్టీలు మద్దతివ్వాలని పిలుపునిచ్చారు. కావాలంటే కేసీఆర్‌ను కలుస్తానని ప్రకటించారు. కేటీఆర్ రాజకీయ అవగాహనా లోపం ఎంత ఉంటుందో.. ఆయన ఎలా స్పందిస్తారో రేవంత్ కు తెలుసుకాబట్టి సుదర్శన్ రెడ్డి అంశాన్ని తెలంగాణకు ఎంత ముడిపెట్టాలో అంతే ముడిపెట్టారు. రేవంత్ అంచనాల్ని కేటీఆర్ ఏ మాత్రం తగ్గించలేదు. అలాగే స్పందించారు.

తెలంగాణ బిడ్డకు మద్దతివ్వని తెలంగాణ వాదానికి ఏం బలం ?

సుదర్శన్ రెడ్డికి మద్దతు ఇవ్వకపోతే తెలంగాణ. బిడ్డకు మద్దతివ్వలేదన్న అభిప్రాయం ప్రజల్లోకి వెళ్లిపోతుంది. కాంగ్రెస్ పార్టీ ప్రత్యేకంగా ప్రచారం చేయాల్సిన పని లేదు. నిజానికి.. బీఆర్ఎస్ కు ఉన్న ఓటు బ్యాంక్ కేవలం .. తెలంగాణ మద్దతుదారులే. కులాల సపోర్టు లేదు..మతాల సపోర్టు లేదు. కేసీఆర్ తెలంగాణ అంశంపై పార్టీ నిర్మించారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత ఆ ఫలితాలు అనుభించారు. కానీ ఇప్పుడు ఆ సెంటిమెంట్ తగ్గిపోతూ వస్తోంది. బీఆర్ఎస్ అంతో ఇంతో ఇంకా నిలబడి ఉందంటే దానికి కారణంగా తెలంగాణ వాదుల సపోర్టే. ఇప్పుడు తెలంగాణ బిడ్డకు బీఆర్ఎస్ మద్దతివ్వకపోతే ఆ తెలంగాణ వాదులు మాత్రం బీఆర్ఎస్ వైపు ఎందుకుంటారు?. ఇది బీఆర్ఎస్ పునాదుల్ని మరింత బలహీనం చేస్తుంది. ఇది స్ట్రాటజిక్ గా రేవంత్ రెడ్డి కొట్టిన దెబ్బ.

నాలుగు ఓట్లతో బీఆర్ఎస్‌కు ఎక్కడా లేనంత కష్టం

బీఆర్ఎస్ పార్టీకి లోక్ సభలో ఎంపీలు లేరు. రాజ్యసభలో ఉన్నారు. నలుగురు మాత్రమే ఉన్నారు. నాలుగు ఓట్లు మాత్రమే ఉన్నాయి. ఈ నాలుగు ఓట్లు అటు ఎన్డీఏకు కానీ.. ఇటు ఇండీ కూటమికి కానీ ఏ మాత్రం ఉపయోగపడవు. కానీ అవి బీఆర్ఎస్ నేతల సైద్ధాంతిక మోసాలను ప్రజల ముందు పెట్టేందుకు కాంగ్రెస్ కు బాగా ఉపయోగపడుతున్నాయి. కేటీఆర్ సుదర్శన్ రెడ్డిపై చేసిన వ్యాఖ్యలు, యూరియా ఇచ్చిన వాళ్లకే ఓట్లేస్తామని చేసిన ప్రకటన.. ఇప్పటికే ఆయన పరిణితి చెందని రాజకీయాన్ని బయట పెట్టింది. ఇదే రేవంత్‌కు కావాల్సింది. ఇలా సులువుగా బీఆర్ఎస్‌ను ఎక్స్‌పోజ్ చేసేస్తున్నారు. ఆ పార్టీ భావజాల పునాదుల్ని కదిలించేస్తున్నారు. దీన్ని కేటీఆర్ అర్థం చేసుకోలేకపోతున్నారు.

# 70 వేలు లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ అధికారులకు చిక్కిన వనస్థలిపురం సబ్ రిజిస్టర్ రాజేష్



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 22

ఓ రిజిస్ట్రేషన్ విషయంలో డబ్బులు డిమాండ్ చేసి 70000 తీసుకుంటుండగా పట్టుకున్న అధికారులు ... సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు గత రెండు గంటలుగా సోదాలు చేస్తుండడంతో తమ షాపులకు తాళాలు వేసుకొని అక్కడ నుండి పరారైన డాక్యుమెంట్ రైటర్లు..., సబ్ రిజిస్టర్ కార్యాలయంలో క్షుణ్ణంగా ఫైళ్లను శోధిస్తున్న ఏసీబీ అధికారులు...

# బిఆర్ఎస్ పార్టీ నాయకుడు పులుసం పురుషోత్తమును ఫోను ద్వారా ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న కేటీఆర్



ములుగు నివాస్ న్యూస్ ఆగస్టు 22

ములుగు జిల్లా తాడ్వాయి మండలం పంబపూర్ గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు పులుసం పురుషోత్తము కు ఇటీవల కాలంలో లివర్ ట్రాన్స్ ప్లాంటేషన్ సర్జరీ జరిగినది ఆ విషయాన్ని తెలుసుకున్న ములుగు బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాకులమార్రి లక్ష్మణ్ బాబు ఆధ్వర్యంలో ఫోన్ ద్వారా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కిఫోన్ ద్వారా కాకులమార్రి లక్ష్మణ్ బాబు చెప్పడంతో ఫోన్ ద్వారా స్పందించి కేటీఆర్ పులుసం పురుషోత్తం నీ ఫోను ద్వారా మాట్లాడి ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకోవాలని బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని కేటీఆర్ భరోసా ఇచ్చారు ఈ సందర్భంగా పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# నారాయణస్వామి ఇంట్లో సిట్ తనిఖీలు



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 22

అమరావతి ఏపీ మద్యం కేసులో మాజీ మంత్రి, వైకాపా నేత నారాయణస్వామి ఇంట్లో సిట్ తనిఖీలు చేపట్టింది. పుత్తూరులోని ఆయన నివాసంలో సోదాలు చేస్తున్నారు. మద్యం కేసును సిట్ మరింత లోతుగా దర్యాప్తు చేస్తోంది. తాడేపల్లి ప్యాలెస్ ఒత్తిడితోనే మద్యం పాలసీపై సంతకాలు చేశారని అధికారులు అనుమానిస్తున్నారు. నూతన మద్యం పాలసీ సమయంలో నారాయణస్వామి ఎక్సైజ్ శాఖ మంత్రిగా ఉన్నారు. వైకాపా హయాంలో మద్యం పాలసీలో మార్పులపై సిట్ ఆయన్ను ప్రశ్నించనుంది. లిక్కర్ ఆర్డర్స్‌లో ఆన్‌లైన్ విధానం తొలగించి మాన్యువల్ విధానం తేవడంపైనా విచారణ జరపనుంది.

# కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తో సీఎం చంద్రబాబు భేటీ



ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్ట్ 22

నిధులు, పెండింగ్ అంశాల పై నిర్మలా సీతారామన్ తో చర్చించిన చంద్రబాబు

స్పెషల్ అసిస్టెన్స్ టు స్టేట్స్ ఫర్ క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్ పథకం కింద రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టుల కోసం అదనంగా రూ. 5,000 కోట్లు కేటాయించాలని కేంద్ర మంత్రి ని కోరిన ముఖ్యమంత్రి చంద్రబాబు. ఆంధ్రప్రదేశ్‌కు ఇప్పటివరకు ఈ పథకం కింద రూ. 2,010 కోట్లు లభించాయని ఆయన తెలిపారు. సింగిల్ నోడల్ ఏజెన్సీ ప్రోత్సాహక పథకం కింద రూ. 250 కోట్లు విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వం పంపిన ప్రతిపాదనలపై త్వరితగతిన ఉత్తర్వులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. పూర్వోదయ పథకాన్ని స్వాగతించిన ముఖ్యమంత్రి, దీని విధివిధానాలు త్వరగా రూపొందించి అమల్లోకి తీసుకురావాలని కోరిన ముఖ్యమంత్రి చంద్రబాబు

# ఆధార్ కార్డు ప్రభుత్వం జారీ చేసిందే కదా ఎన్నికల సంఘం అంగీకరించాల్సిందే సుప్రీం కోర్టు

ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 22




బీహార్ ఓటర్ లిస్టులో పేర్ల తొలగింపుపై విచారణ చేపట్టిన సుప్రీం కోర్టు కీలక తీర్పు వెల్లడించింది. ఓటర్ లిస్టు సవరణకు ఆధార్ కార్డు సరిపోతుందని స్పష్టం చేసింది. ఆధార్ కార్డును ప్రూఫ్ ఆఫ్ రెసిడెన్స్ గా ఓటర్లు సబ్మిట్ చేయవచ్చునని చెప్పింది. ప్రభుత్వం జారీ చేసిన ఆధార్ కార్డును లిస్టులో యాడ్ చేయాల్సిందిగా ఎన్నికల కమిషన్ కు సూచించింది. బీహార్ లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (%ూ×=%) పేరున ఓటర్ లిస్టు నుంచి దాదాపు 65 లక్షల మంది పేర్లు తొలగించిన విషయం తెలిసిందే. ఈ అంశంపై నమోదైన పిటిషన్లపై శుక్రవారం (ఆగస్టు 22) విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు.. ఓటర్ల జాబితాలో డిలీట్ అయిన వారి పేర్లు మళ్లీ నమోదు చేసేందుకు ఎన్నికల సంఘం సూచించిన 11 గుర్తింపు పత్రాలలో ఏదో ఒకటి జత చేయాలి లేదా ఆధార్ కార్డును సబ్మిట్ చేసి నమోదు చేసుకోవచ్చునని సూచించింది.

రాజకీయ పార్టీలకు సూచనలు

ఈ సందర్భంగా బీహార్ లో రాజకీయ పార్టీల వ్యవహారంపై సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఓటర్ లిస్టు నుంచి 65 లక్షల ఓట్లను తొలగించారని ఆందోళన చెందుతున్న పార్టీలు.. ఓటర్లకు ఆధార్ కార్డు లేదా ఇతర కార్డులతో మళ్లీ నమోదు చేసుకునేందుకు పార్టీలు ఎందుకు సహాయం చేయడం లేదని ప్రశ్నించింది. ఈ విషయంలో బూత్ లెవల్ ఏజెంట్లు ఏం చేస్తున్నారని మండి పడింది.

బీహార్ లో ఉన్న 12 పొలిటికల్ పార్టీలు.. ఓటర్లకు సహాయం చేసేందుకు పార్టీ కార్యకర్తలను ఆదేశించాలని సూచించింది. ఎన్నికల కమిషన్ ఫామ్ 6 లో సూచించిన విధంగా 11 డాక్యుమెంట్లు లేదా ఆధార్ కార్డుతో డిలీట్ అయిన ఓటర్లు మళ్లీ నమోదు చేసుకునేందుకు కార్యకర్తలు సహాయం చేయాల్సిందిగా ఆదేశించింది....

# పెట్రోల్, డీజిల్ ధరల భారం ప్రజలపై పడనివ్వం కేంద్రమంత్రి

## ప్రజలకు అందుబాటు ధరల్లో ఇంధనం అందించడమే ప్రభుత్వ లక్ష్యం
## అంతర్జాతీయంగా ధరలు పెరిగినా దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గాయి
## ఎక్సైజ్ సుంకం తగ్గింపుతో వినియోగదారులకు ఊరట కల్పించాం
## ఇథనాల్ మిశ్రమంతో రైతులకు రూ.1.25 లక్షల కోట్లకు పైగా చెల్లింపులు
## విదేశీ మారక ద్రవ్యాన్ని ఆదా చేస్తూ ఇంధన భద్రతకు చర్యలు


ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 22




దేశంలోని ప్రతి పౌరుడికి అందుబాటు ధరల్లో ఇంధనాన్ని అందించడానికి, ఇంధన భద్రతను కాపాడటానికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని కేంద్ర పెట్రోలియం, సహజవాయువు శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురి స్పష్టం చేశారు. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరల్లో తీవ్ర ఒడిదొడుకులు ఉన్నప్పటికీ, ప్రభుత్వం తీసుకున్న చర్యల వల్ల దేశీయంగా పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గాయని ఆయన గురువారం పార్లమెంటుకు తెలిపారు. లోక్‌సభలో అడిగిన ఓ ప్రశ్నకు మంత్రి లిఖితపూర్వకంగా సమాధానమిచ్చారు. అంతర్జాతీయంగా ధరలు పెరిగినప్పుడు ఆ భారం వినియోగదారులపై పడకుండా కేంద్రం పలు కీలక నిర్ణయాలు తీసుకుందని వివరించారు. ఇందులో భాగంగా 2021 నవంబర్, 2022 మే నెలల్లో రెండు విడతలుగా పెట్రోల్‌పై లీటరుకు రూ.13, డీజిల్‌పై రూ.16 చొప్పున ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించినట్లు గుర్తుచేశారు. దీనికి తోడు కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు కూడా వ్యాట్‌ను తగ్గించి ప్రజలకు మరింత ఊరటనిచ్చాయని తెలిపారు. ప్రభుత్వ రంగ చమురు మార్కెటింగ్ సంస్థలు (ఓఎంసీలు) కూడా 2024 మార్చిలో పెట్రోల్, డీజిల్ ధరలను లీటరుకు రూ.2 చొప్పున తగ్గించాయని పేర్కొన్నారు. అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు 2022 జూన్‌లో బ్యారెల్‌కు 116 డాలర్ల గరిష్ఠ స్థాయికి చేరినా, దేశంలో ధరలను నియంత్రించగలిగామని మంత్రి తెలిపారు. 2021 నవంబర్‌లో ఢిల్లీలో లీటరు పెట్రోల్ ధర రూ.110.04 ఉండగా, ఇప్పుడు అది రూ.94.77కు, డీజిల్ ధర రూ.98.42 నుంచి రూ.87.67కు తగ్గిందని అన్నారు. 2025 ఏప్రిల్‌లో ఎక్సైజ్ సుంకాన్ని లీటరుకు రూ.2 పెంచినప్పటికీ, ఆ భారాన్ని చమురు సంస్థలే భరించాయని, వినియోగదారులపై మోపలేదని ఆయన స్పష్టం చేశారు. ఇంధన భద్రత కోసం ప్రభుత్వం దీర్ఘకాలిక ప్రణాళికలతో ముందుకు వెళుతోందని హర్దీప్ పురి అన్నారు. దేశీయంగా చమురు ఉత్పత్తిని పెంచడంతో పాటు ఇథనాల్ వంటి ప్రత్యామ్నాయ ఇంధనాలను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ఇథనాల్ బ్లెండెడ్ పెట్రోల్ (ఈబీపీ) కార్యక్రమం ద్వారా 2014-15 నుంచి ఈ ఏడాది జులై వరకు రైతులకు రూ.1,25,000 కోట్లకు పైగా చెల్లింపులు జరిగాయని, దీనివల్ల రూ.1,44,000 కోట్ల విలువైన విదేశీ మారక ద్రవ్యం ఆదా అయిందని వివరించారు. పెట్రోల్‌లో 10 శాతం ఇథనాల్ కలపాలన్న లక్ష్యాన్ని నిర్దేశిత గడువు కంటే ఐదు నెలల ముందే (జూన్ 2022లో) సాధించామని, 2025 జులై నాటికి ఈ మిశ్రమం 19.93 శాతానికి చేరిందని ఆయన వెల్లడించారు.

# 18రోజుల గ్యాప్ తర్వాత నేటి నుంచి షూటింగ్‌లు షురూ

ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్ట్ 22




లేబర్ కమిషనర్ మధ్యవర్తిత్వంతో ఫలించిన చర్చలు 22.5% వేతన పెంపునకు ఇరు వర్గాల ఆమోదం మొదటి ఏడాది 15%, రెండో ఏడాది 2.5% మూడో ఏడాది 5% పెంపు-అడిషనల్ లేబర్ కమిషనర్ 2 వేలలోపు ఉన్నవాళ్లందరికీ ఇదే ఫార్ములా వర్తింపు 2 వేల నుంచి 5 వేల మధ్య వేతనం ఉంటే.. మొదటి ఏడాది 7.5 శాతం రెండు, మూడో ఏడాదుల్లో 5% చొప్పున పెంపు ఇతర సమస్యల పరిష్కారానికి కమిటీ -అడిషనల్ లేబర్ కమిషనర్ కమిటీలో ఇండస్ట్రీ, ప్రభుత్వ వర్గాల సభ్యులు నెల రోజుల్లో మిగతా సమస్యల పరిష్కారానికి చర్యలు 9 టు 9 కాల్ షీట్‌కు కార్మికుల అంగీకారం పెద్ద సినిమాలకు సండే పనికి ఒకటిన్నర రోజు పేమెంట్ చిన్నసినిమాలకు 2,4ఆదివారాల్లో ఒకటిన్నర పేమెంట్

# పల్నాడులో సాగు మందగమనం

నివాస్ న్యూస్ ప్రతినిధి



గుంటూరు : చెంతనే నాగార్జున సాగర్ పరవళ్లు తొక్కుతున్నా, కాల్వలకు నీరు వస్తున్నా పల్నాడు జిల్లాలో వ్యవసాయం ఈ ఏడాది ముందుకు సాగడం లేదు. ఖరీఫ్ సీజన్ మరో వారం రోజుల్లో ముగస్తుండగా ఇప్పటి వరకు 50 శాతం విస్తీర్ణంలో కూడా పైర్లు వేయలేదు. తాజాగా అంచనాల ప్రకారం జిల్లాలో 4.58 లక్షల ఎకరాల్లో ఖరీఫ్ సాగు జరుగుతుందని అంచనా ఉండగా ఇప్పటి వరకు 1.53 లక్షల ఎకరాల్లోనే వివిధ రకాల పంటలను వేశారు. 97 వేల ఎకరాల్లో వరి సాగు చేస్తారని ఆశించగా ఇప్పటి వరకు కేవలం 16 వేల ఎకరాల్లోనే వరి నాట్లు వేశారని అధికార వర్గాలు తెలిపాయి. 2.30 లక్షల ఎకరాల్లో పత్తి సాగు అవుతుందని అంచనాలు ఉండగా ఇప్పటి వరకు కేవలం 1.26 లక్షల ఎకరాల్లోనే సాగు చేశారు. 55 వేల ఎకరాల్లో మినుము, పెసలు ఇతర అపరాలు సాగు చేస్తారని అంచనా వేయగా ఇప్పటి వరకు కేవలం 8,500 ఎకరాల్లోనే వేశారు. ఇందులో కందులు 50 వేల ఎకరాల్లో సాగు చేస్తారని అంచనా ఉండగా 7500 ఎకరాల్లో సాగు చేశారు. మరో 3 వేల ఎకరాల్లో ఇతర పంటలను సాగు చేశారని అధికార వర్గాలు తెలిపాయి. ఉద్యాన పంటలకు సంబంధించి 2 లక్షల ఎకరాల్లో మిర్చి సాగు చేస్తారని అంచనా ఉండగా ఇప్పటి వరకు కేవలం 20 వేల ఎకరాల్లోనే సాగు చేసినట్టు తెలిసింది.


## పవన్ సంచలన ఆదేశాలుజనసేన నేతపై కేసు



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 22**

ఏపీ అటవీశాఖ సిబ్బందిపై టిడిపి ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి దాడి కేసులు చోటుచేసుకుంది ఈ కేసులో నిందితుల జాబితాలో పోలీసులు శుక్రవారం విడుదల చేశారు శ్రీశైలం లిజనసేన పార్టీ ఇంచార్జ్ అశోక్ రౌత్ ను A 1 గా తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలు A2గా నమోదు చేశారు. అటవీ శాఖ సిబ్బంది డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ని కలిసి ఫిర్యాదు చేశారు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు

## ఆన్‌లైన్ గేమింగ్ బిల్లుకు ఆమోదం తెలిపిన రాష్ట్రపతి.




**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 22**

ఆన్‌లైన్ గేమింగ్ పేరుతో జరిగే మోసాలు నివారించేందుకు బిల్లు తెచ్చిన కేంద్రం. నిన్న మూజువాణి ఓటుతో బిల్లును ఆమోదించిన పార్లమెంటు ఉభయసభలు.

## త్వరలో ఫీజు రీయింబర్స్మెంట్ నిధులు విడుదల



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్ట్ 22**

14నెలల్లో సమర్థంగా సంస్కరణలు అమలుచేశాం ఫలితాలు రాబట్టాల్సిన బాధ్యత మీదే అధికారులు, ఉపాధ్యాయులకు మంత్రి లోకేశ్ ఆదేశం నైపుణ్య విభాగం, విద్యాశాఖపై సమీక్షజరిగింది.

## విదేశీ పర్యాటకులకు థాయ్ బంపర్ ఆఫర్ దేశీయ విమాన ప్రయాణం ఫ్రీ



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 22**

భారతీయులతో సహా విదేశీ పర్యాటకులను ఆకర్షించేందుకు థాయ్‌లాండ్ బంపర్ ఆఫర్ ప్రకటించింది. తమ దేశంలోని పర్యాటక ప్రదేశాలు ఆదరణ పొందేందుకు కొత్త ట్రావెల్ స్కీమ్ ప్రవేశపెట్టనుంది. దీని కింద దేశీయ విమాన ప్రయాణాన్ని ఫ్రీగా కల్పించనుంది.

## మండలాలకు చేరుకున్న కొత్త స్మార్ట్ రేషన్ కార్డులు



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 22**

25 నుంచి పంపిణీకి ఏర్పాట్లు. ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన స్మార్ట్ రేషన్ కార్డులు ప్రింటింగ్ కార్యాలయాల నుంచి మండలాలకు చేరాయి. ఈ నెల 25 నుంచి కార్డుల పంపిణీకి అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. 31 వరకు రాష్ట్రవ్యాప్తంగా 9 లక్షల మందికి పైగా రేషన్ కార్డులు అందజేయనున్నారు. దీనిపై కార్డుదారు ఫొటో, కుటుంబసభ్యుల వివరాలు ఉంటాయి. కొత్తగా స్మార్ట్ ఈ–పోస్ మెషీన్లనూ అందుబాటులోకి తీసుకురానున్నారు.

## పంపిణీకి సిద్ధంగా 21 లక్షల కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్ట్ 22**

ఆంధ్రప్రదేశ్లో కొత్త పాస్ పుస్తకాలు తప్పులు లేకుండా పాస్ పుస్తకాలు జారీ బాధ్యత మా ప్రభుత్వానిది – రైతులు రుణాలు పొందేందుకు పాస్ పుస్తకాలతో సంబంధం లేదు మంత్రి అనగాని సత్యప్రసాద్

## బీహార్ ఓటర్ల జాబితా సవరణపై సుప్రీంకోర్టులో విచారణ



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్ట్ 22**

రాజకీయ పార్టీల తీరును తప్పుబట్టిన సుప్రీం ఓటర్ల జాబిత సవరణను పార్టీలు సీరియస్‌గా తీసుకోలేదు ఏ ప్రధాన రాజకీయ పార్టీలు అభ్యంతరాలుగానీ, ఫిర్యాదు గానీ ఎందుకు చేయలేదు ప్రజల హక్కులను కాపాడే బాధ్యత రాజకీయ పార్టీలదే కానీ ప్రతిస్పందించడంలో వాళ్లు విఫలమయ్యారని వ్యాఖ్యానించిన సుప్రీంకోర్టు

## ఆన్‌లైన్ విధానం పక్కన పెట్టిన అంశంపై నోరువిప్పని నారాయణస్వామి



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్ట్ 22**

డిజిటల్ చెల్లింపులు పక్కన పెట్టాలని ఎవరు ఒత్తిడి తెచ్చారన్న. ప్రశ్నలకూ తనకు సంబంధం లేదన్న మాజీ మంత్రి నారాయణస్వామి పై వాళ్లదే నిర్ణయం అని చెప్పిన నారాయణస్వామి లిక్కర్ పాలసీ రూపకల్పన నుంచి విక్రయాల వరకు తనకేం సంబంధం లేదని పైస్థాయి నిర్ణయాలు అమలుచేశానన్న నారాయణస్వామి. రాజ్ కసిరెడ్డి సహా ఇతరుల నుంచి సేకరించిన ఆధారాలను నారాయణస్వామి ముందుంచిన సిట్. మరోసారి నారాయణస్వామిని విచారించే అవకాశం.

## హౌసింగ్ సొసైటీల ఇళ్ల స్థలాలపై సుప్రీం కోర్టులో చుక్కెదురురివ్యూ పిటిషన్ల కొట్టివేత

**తెలంగాణలో ఇళ్ల స్థలాల కేటాయింపుపై సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్లు కొట్టివేత**
**గత తీర్పును సమీక్షించడానికి సరైన కారణాలు లేవని స్పష్టం చేసిన ధర్మాసనం**
**ప్రజాప్రతినిధులు, అధికారులు, జర్నలిస్టులకు నిరాశ**
**సుప్రీం తీర్పుపై స్పందించిన కేంద్ర మంత్రి బండి సంజయ్**
**బీజేపీ అధికారంలోకి వస్తే జర్నలిస్టులకు ఇళ్లు కట్టించి ఇస్తామని హామీ**
**కాంగ్రెస్, బీఆర్ఎస్ వైఫల్యం వల్లే ఈ పరిస్థితి అని విమర్శ**

**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్ట్ 22**

తెలంగాణలో ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, న్యాయమూర్తులు, జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపు వ్యవహారంలో సుప్రీంకోర్టులో మరోసారి ఎదురుదెబ్బ తగిలింది. ఇళ్ల స్థలాల కేటాయింపును రద్దు చేస్తూ గతంలో తాము ఇచ్చిన తీర్పును పునఃసమీక్షించాలని కోరుతూ దాఖలైన రివ్యూ పిటిషన్లను సర్వోన్నత న్యాయస్థానం కొట్టివేసింది. తీర్పును సమీక్షించడానికి తగిన కారణాలేవీ కనిపించడం లేదని స్పష్టం చేసింది. జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ అగస్టీన్ జార్జ్ మాసిహ్‌లతో కూడిన ధర్మాసనం గురువారం ఈ పిటిషన్లను విచారించింది. కరుణ, సమానత్వంతో ఆలోచించి తీర్పు ఇవ్వాలని పిటిషనర్ల తరఫు న్యాయవాదులు కోరారు. కోర్టు నిర్ధారించిన మార్కెట్ ధర చెల్లించేందుకు కూడా సిద్ధంగా ఉన్నామని తెలిపారు. తక్కువ జీతాలు, పెన్షన్ ప్రయోజనాలు లేని జర్నలిస్టులను ఇతరులతో సమానంగా చూడటం సరికాదని జర్నలిస్టుల తరఫు న్యాయవాది వాదించారు. అయితే, ఈ వాదనలను పరిగణనలోకి తీసుకోని ధర్మాసనం, రివ్యూ చేయడానికి ఎలాంటి ఆధారాలు లేవని తేల్చిచెబుతూ పిటిషన్లను తోసిపుచ్చింది. గతేడాది నవంబర్ 25న నాటి భారత ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని ధర్మాసనం, ఇళ్ల స్థలాల కేటాయింపునకు సంబంధించిన జీవోను కొట్టివేసిన విషయం తెలిసిందే. 2010లో ఏపీ హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై విచారణ జరిపి సుప్రీంకోర్టు ఆ తీర్పును వెలువరించింది. దీనిపైనే తాజాగా రివ్యూ పిటిషన్లు




దాఖలు చేయగా, వాటిని కోర్టు తిరస్కరించింది.

మేం ఇళ్లు కట్టిస్తాం: బండి సంజయ్ భరోసా

సుప్రీంకోర్టు తీర్పుపై కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పందించారు. జర్నలిస్టులెవరూ అధైర్యపడొద్దని, రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన వెంటనే న్యాయ నిపుణులతో చర్చించి అందరికీ ఇళ్లు నిర్మించి ఇస్తామని ఆయన హామీ ఇచ్చారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల అవకాశవాద రాజకీయాల వల్లే జర్నలిస్టులకు ఈ దుస్థితి ఎదురైందని ఆయన విమర్శించారు. అరుణాచల్ ప్రదేశ్ పర్యటనలో ఉన్న ఆయన ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. చాలీచాలని జీతాలతో ఇబ్బందులు పడుతున్న జర్నలిస్టులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని, లేనిపక్షంలో ఆ బాధ్యతను బీజేపీ తీసుకుంటుందని బండి సంజయ్ స్పష్టం చేశారు.

## ఎన్డీఏ పక్షాలు కలిసి సీపీ రాధాకృష్ణన్‌ను ఎంపిక చేశాయి.

### ఎన్డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థికే మా మద్దతు.

ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్


ఆగస్టు 22 తెలుగువారు అన్నప్పుడు గెలిచే అవకాశాలు ఉంటేనే అభ్యర్థిని నిలబెట్టాలి గెలిచే అవకాశం లేకపోయినా అభ్యర్థిని నిలబెట్టి ఇండియా కూటమి రాజకీయం చేస్తోంది ఎన్డీఏ లో ఉన్నప్పుడు ప్రతిపక్ష అభ్యర్థికి ఎలా మద్దతు ఇస్తాం? కాంగ్రెస్‌తో పోరాడుతున్నా గతంలో పీవీ కోసం మేం త్యాగం చేశాం సీఎం చంద్రబాబు



## రైతులకు అందుబాటులో ఎరువులు

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

కడప అర్బన్ జిల్లాలో రైతులకు అవసరమైన ఎరువులు అందుబాటులో ఉన్నాయని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి స్పష్టం చేశారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాల్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఎరువులు అవసరమైన మేర స్టోరేజీ అందుబాటులో ఉందన్నారు. డిమాండ్ ఆధారంగా ఎరువులు ఆర్ఎస్‌కెల ద్వారా అందజేస్తామని తెలిపారు. అక్కడ అందుబాటులో లేకపోతే 24, 48 గంటల్లో సమకూరుస్తామని చెప్పారు. జిల్లాలో ఇప్పటి వరకు ఆర్ఎస్‌కెలలో 3700 టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రైతులు వినియోగించు కోవాలన్నారు. ప్రయివేట్ ఎరువుల డీలర్స్ నిబంధనల ప్రకారం మాత్రమే ఎరువులను విక్రయించాలని ఆదేశించారు. బల్క్‌స్టాక్ పెట్టుకుని కృత్రిమ కొరత సృష్టిస్తే వారిపై కఠిన చర్యలు చేపడతామన్నారు. ఈనెలలో 15 రోజులు ముందుగానే కెసి కెనాల్ పరిధిలో సాగు మొదలైందని రైతులందరికీ అవసరం మేరకు యూరియా పూర్తిస్థాయిలో అందుబాటులో ఉందని తెలిపారు.. ఒక ఎకరాకు ఒక యూరియా బస్తా సరిపోతుందని రైతులు ఆందోళన చెందకుండా అవసరం మేరకు వినియోగించాలని పేర్కొన్నారు శనివారం నుంచి విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ ద్వారా తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు. ఎంఆర్‌పి కంటే అధిక ధరకు రైతులకు విక్రయిస్తే వారిపై కఠిన చర్యలు చేపడతామన్నారు. వ్యవసాయ శాఖ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు



చేశారని సమస్యలు ఉంటే 833 1057300 నంబర్‌ను సంప్రదించాలని పేర్కొన్నారు. సమావేశంలో జెసి అదితి సింగ్, జిల్లా వ్యవసాయ శాఖ జెడి చంద్రా నాయక్, విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి శ్రీనివాసరావు పాల్గొన్నారు. రహదారి, ప్రజా రవాణా వ్యవస్థపై ప్రత్యేక దృష్టి కడప : కడప నగరపాలక పరిధిలో డ్రెయినేజీ వ్యవస్థతో పాటు శివారు ప్రాంతాలను రహదారి, ప్రజా రవాణా వ్యవస్థను ప్రజలకు మరింత సులభతరం చేసేలా ప్రత్యేక చర్యలను తక్షణమే చేపట్టేందుకు ప్రణాళికలు రూపొందిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం కడప ఆర్‌డిఓ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కడప నియోజకస్థాయి సమీక్షా సమావేశానికి ముఖ్య అతిథులుగా కలెక్టర్‌తోపాటు ఎమ్మెల్యే మాధవి, కమిషనర్ మనోజ్ రెడ్డి, కడప ఆర్‌డిఓ జాన్ ఇర్విన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కార్పొరేషన్ పరిధిలో అపరిష్కృతంగా ఉన్న డ్రైనేజీ వ్యవస్థ, రోడ్లను త్వరితగతన పూర్తి చేసేందుకు చర్యలు చేపడతామన్నారు. నగర ప్రధాన ప్రాంతాలను నగర శివార్లలోని ప్రాంతాలను కలుపుతూ కడప నియోజకవర్గ పరిధిలో ప్రజా రవాణా వ్యవస్థను మెరుగు పరిచే చర్యలను చేపట్టే ప్రణాళికను రూపొందిస్తామన్నారు. రామాంజనేయపురం సమీపంలోని టిడ్కో గృహ సముదాయాల్లో, అలాగే చలమారెడ్డి పల్లె హౌసింగ్ కాలనీల్లో తాగునీరు, విద్యుత్ అన్ని రకాల మౌలిక సదుపాయాలను అక్టోబర్ 2వ తేదీ నాటికి పూర్తిచేసి లబ్ధిదారులకు అప్పగించేలా చర్యలు చేపట్టాలన్నారు. మెప్మా పరిధిలోని అన్ని స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులకు లబ్ది చేకూరిన గృహాలను అక్టోబర్ 2వ తేదీ నాటికి అందజేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజారవాణా వ్యవస్థలో భాగంగా కడప పాత బస్టాండులో పార్కింగ్, కొత్త బస్టాండు డిపో ఆవరణలో ఎపిఎస్‌పిడిసిఎల్ సబ్ స్టేషన్ ఏర్పాటుకు 15 సెంట్ల స్థలం అవసరం అవుతుందని, కడప నగరానికి నూతన 132 కెవి సబ్ స్టేషన్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. నగరంలోని చాలా పాఠశాలల్లో తాగునీరు, ఆర్‌ఓ ప్లాంట్లు, వాష్ రూములు, సింటెక్సులు, బెంచీల కొరత ఉందన్న విషయాన్ని గుర్తు చేస్తూ నగరంలో కంటే గ్రామాల్లోనే వసతులు మెరుగుగా ఉన్నాయన్నారు. ఇరిగేషన్ కు సంబంధించి నగరంలో ఎలాంటి వరద ముప్పు అవకాశాలు లేవన్నారు. అనంతరం డ్వామా, డిఆర్‌డిఏ మెడికల్, ఐసిడిఎస్, విద్యాశాఖ, వ్యవసాయ మార్కెటింగ్, విద్యుత్ శాఖ, పరిశుధ్యం, రవాణా, ట్రాఫిక్, పరిశ్రమలు, వాణిజ్యం తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్,ఎమ్మెల్యేలు సమీక్షించి పలు సలహాలు, సూచనలు, ఆదేశాలు జారీ చేశారు.

## సిసి కెమెరాలతో నేరాల నియంత్రణ : ఎస్‌పి

గుంటూరు జిల్లా ప్రతినిధి : సీసీ కెమెరాలు ఏర్పాటుతో నేరాల నియంత్రణకు అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్‌పి సతీష్‌కుమార్ ఆదేశించారు. పట్టాభిపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని కోబాల్ట్‌పేట 3వ లైన్ నుండి 7వ లైన్ వరకు శుక్రవారం నిర్వహించిన కార్డన్ సెర్చ్‌లో ముగ్గురు డిఎస్‌పిలు, 8 మంది సిఐలు, 12 మంది ఎస్సైలు, పోలీస్ సిబ్బంది 125 మందితో పాల్గొనగా ఎస్పీ పర్యవేక్షించారు. ప్రతి వీధిలో పర్యటించి స్థానికులతో మాట్లాడి, శాంతి భద్రతలకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉన్నాయేమో అని అడిగారు. డ్రోన్ కెమెరాతో పరిశీలించారు. సిసి కెమెరాలు ఎక్కడెక్కడున్నాయి? వాటి పనితీరుపై పరిశీలించారు. సున్నిత ప్రాంతాలు, జన సంచారం ఎక్కువగా ఉన్న ప్రదేశాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు చేయాలన్నారు. ఫింగర్ ప్రింట్ పరికరాల ద్వారా అనుమానితుల వివరాల పరిశీలన, రౌడీ షీటర్లు, సస్పెక్ట్ షీటర్ల వివరాలు, వారి యొక్క కదలికల గురించి ఆరా తీశారు. ధ్రువపత్రాలు, నంబర్ ప్లేట్లు లేని మొత్తం 61 ద్విచక్ర వాహనాలు, నాలుగు ఆటోల గుర్తించారు. పత్రాలు చూపిన వారికి వాహనాలను తిరిగిస్తామని, లేకుంటే సీజ్ చేస్తామని తెలిపారు. ఎవరైనా ఎక్కడైనా నేరాలు చేసి ఇక్కడ ఉంటున్నారా? అనుమానితులు ఎవరైనా సంచరిస్తున్నారా? అనే కోణంలో ఫింగర్ ప్రింట్స్ పరికరాలతో కొంతమందిని తనిఖీ చేశారు.

## సిపిరాధాకృష్ణన్ మర్యాదపూర్వకంగా కలిసిన ఏపీ ముఖ్యమంత్రి



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్ట్ 22**

ఎన్ డి ఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాధాకృష్ణన్‌కు సీఎం చంద్రబాబు మద్దతు తెలిపారు.

## కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు నివాసానికి ఏపీ ముఖ్యమంత్రి



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్ట్ 22**

ఢిల్లీలో కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు నివాసానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెళ్లారు. రామ్మోహన్ నాయుడు దంపతులకు ఇటీవల జన్మించిన బాబుకు దీవెనలు అందించారు. రామ్మోహన్ నాయుడు కుటుంబ సభ్యులతో ముచ్చటించారు

## మెగాస్టార్ చిరంజీవికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నారా ఏపీ మంత్రిలోకేష్



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్ట్ 22**

పద్మ విభూషణ్ మెగాస్టార్ చిరంజీవి కి హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు. సినిమా, సమాజం మరియు ప్రజా జీవితానికి మీరు చేసిన విశేష కృషి గర్వకారణం మరియు ప్రేరణాత్మకం. రాబోయే సంవత్సరాల్లో మీరు మంచి ఆరోగ్యం మరియు ఆనందాన్ని కొనసాగించాలని కోరుకుంటున్నాను. నారా లోకేష్

## ఆరోగ్య, జీవిత బీమాపై జీఎస్టీ పూర్తిగా మినహాయింపు




**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్ట్ 22**

మధ్యతరగతి ప్రజలకు భారీ ఊరట. ఆరోగ్య, టెర్మ్ పాలసీలకు పూర్తి ప్రయోజనం. పెట్టుబడుల తరహా సాధారణ, యులిప్ పాలసీల విషయంలో 'రిస్క్' మేరకే మినహాయింపు. జీఎస్టీలో ఇకపై 2 శ్లాబులే...ప్రస్తుత 4 పన్ను శ్లాబులను 5%, 18%కు కుదించే ప్రతిపాదనలకు మంత్రుల బృందం ఓకే. జీఎస్టీ కౌన్సిల్ తుది నిర్ణయమే తరువాయి. 90% నిత్యావసరాల ధరలు తగ్గే అవకాశం దిగిరానున్న గృహోపకరణాలు, వాహనాల ధరలు.దీపావళికల్లా అమల్లోకి తెచ్చేలా కేంద్రం చర్యలు. జీఎస్టీ కౌన్సిల్కు మంత్రుల బృందం సిఫారసు. పాలసీల ప్రీమియం 18% తగ్గే చాన్స్.

## వీధి కుక్కల కేసులో సుప్రీం సంచలన తీర్పు




**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్ట్ 22**

ఢిల్లీదేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన వీధి కుక్కల కేసులో ఎట్టకేలకు తీర్పు వెలువడింది. త్రిసభ్య ధర్మాసనం వీధి కుక్కలపై దేశవ్యాప్త మధ్యంతర ఆదేశాలు జారీ చేసింది. అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో అమలు చేయాలని సూచించింది. కుక్కలను టీకాలు, డీవార్మింగ్ చేసి తిరిగి అదే ప్రాంతంలో విడిచివేయాలని సుప్రీం పేర్కొంది. రేబిస్/ఆక్రోశ స్వభావం ఉన్న కుక్కలను విడిచిపెట్టరాదని ఉత్తర్వులు జారీ చేసింది.

## పబ్జీకి బానిసై, ఫోన్ లాక్కున్నారని ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న పదో తరగతి విద్యార్థి




**నిర్మల్ జిల్లా నివాస్ న్యూస్ ఆగస్టు 22**

నిర్మల్ జిల్లాభైంసాలో రోజుకు పది గంటలకు పైగా పబ్జీ గేమ్ ఆడుతూ బానిసైన బేతి రిశేంద్ర అనే పదవ తరగతి విద్యార్థి ఎంతలా బానిసయ్యాడంటే గేమ్ ఆడటానికి సమయం ఉండదని, పదవ తరగతిలో చేరడానికి కూడా నిరాకరించిన రిశేంద్ర సైక్రియాట్రిస్ట్, న్యూరోసర్జన్‌లకు చూపించినా తాను గేమ్ ఆడుతా అని, వారినే బెదిరించిన విద్యార్థి. తల్లిదండ్రులు మూడు రోజుల క్రితం ఫోన్ లాక్కోగా. మనస్తాపానికి గురై ఉరేసుకొని రిశేంద్ర ఆత్మహత్య.

## ప్రణాళిక ప్రకారమే!



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

న్యూఢిల్లీ : మణిపూర్‌లో 2023 మే 3న తలెత్తిన హింస, ఘర్షణలు ఆకస్మికంగా, యాధృచ్ఛికంగా జరిగినవి కావని, ఒక ప్రణాళిక ప్రకారం, జాతులను లక్ష్యంగా చేసుకుని సాగించినవని పియుసిఎల్ (పీపుల్స్ యూనియన్ ఫర్ సివిల్ లిబర్టీస్) నివేదిక నిర్ధారణకు వచ్చింది. ఇందుకు బీరేన్‌సింగ్ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వ వైఫల్యాలు కూడా దోహదపడ్డాయని తెలిపింది. మణిపూర్‌లో సాగుతున్న జాతుల ఘర్షణలపై ఇండిపెండెంట్ పీపుల్స్ ట్రిబ్యునల్ 694 పేజీల నివేదికను బుధవారం వెలువరించింది. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ కురియన్ జోసెఫ్ అధ్యక్షతన ఈ నివేదికను రూపొందించారు.

వేలాదిమంది అభిప్రాయాలను వినినివేదిక నిష్పక్షపాతంగా వుండేందుకు గానూ మణిపూర్‌కు వెలుపల గల ప్రముఖులైన న్యాయ నిపుణులను ఎంచుకుని గతేడాది పియుసిఎల్, ఇండిపెండెంట్ పీపుల్స్ ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేసింది. ఈ ట్రిబ్యునల్ ఎదుట 150 మందికి పైగా బాధితులు మౌఖికంగా సాక్ష్యమిచ్చారు. వేలాదిమంది రాతపూర్వకంగా తమ అనుభవాలు, అభిప్రాయాలు తెలియజేశారు. పలుమార్లు గ్రూపు డిస్కషన్లు జరిగాయి. "వారందరి గొంతుకలు విన్నాం." అని జ్యూరీ ఆ నివేదికలో పేర్కొంది.

## తెలంగాణలో వ్యవసాయ భూముల మార్కెట్ వ్యాల్యూ 3 రెట్లు పెంపు

### ఓఆర్ఆర్ పరిధిలో రెసిడెన్షియల్ ప్లాట్ల విలువ కూడా..
### ప్రభుత్వానికి రిజిస్ట్రేషన్ల శాఖ ప్రతిపాదనలు
### అపార్ట్‌మెంట్లలోని ఫ్లాట్ల రేట్ కొద్దిమేర సవరణ
### కమర్షియల్ స్పేస్ రేట్లు మాత్రం తగ్గింపు
### ఎస్ఎఫ్‌టీకి రూ.1,500 మేర తగ్గే చాన్స్
### కేబినెట్ ఆమోదం తర్వాత వచ్చే నెలలో అమల్లోకి.

**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 22**


హైదరాబాద్,రాష్ట్రంలో వ్యవసాయ భూముల మార్గెట్వ్యాల్యూ భారీగా పెరగనుంది. గరిష్టంగా మూడు రెట్లు పెరిగే అవకాశం ఉంది. హైదరాబాద్ ఓఆర్ఆర్పరిసర ప్రాంతాల్లోని రెసిడెన్షియల్ప్లాట్ల విలువ కూడా మూడింతలు పెరిగే చాన్స్ ఉంది. అలాగే అపార్ట్‌మెంట్లలోని ఫ్లాట్ల మార్కెట్ విలువ కొద్దిమేర పెరగనుండగా, కమర్షియల్స్పేస్రేట్లు మాత్రం తగ్గనున్నాయి. ఈ మేరకు స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ల శాఖ ఇప్పటికే ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపించింది. వాటికి కేబినెట్ ఆమోదం తర్వాత వచ్చే నెలలో కొత్త మార్కెట్ రేట్లు అమల్లోకి వచ్చే అవకాశం ఉంది. రియల్ ఎస్టేట్ లావాదేవీల్లో పారదర్శకత పెంచేందుకు, బహిరంగ మార్కెట్ రేట్లకు అనుగుణంగా భూముల విలువలు పెంచేందుకు గాను మార్కెట్ వ్యాల్యూను సవరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో సర్కార్‌కు ఆదాయం పెరగడంతో పాటు మార్కెట్‌లో అసమానతలు తగ్గుతాయని భావిస్తున్నది. ప్రభుత్వ మార్కెట్ వ్యాల్యూతో పోలిస్తే బహిరంగ మార్కెట్ రేట్ చాలా ఎక్కువగా ఉన్న ప్రాంతాలపైనే సర్కార్ స్పెషల్ ఫోకస్ పెట్టింది. తొలుత కోర్అర్బన్ఏరియా వరకే భూముల విలువ పెంచాలని అనుకున్నప్పటికీ, రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి చేయాలని భావిస్తున్నది. కాగా, పోయినేడాది జూన్‌లోనే భూముల విలువలు సవరించాలని ప్రభుత్వం అనుకున్నది. కానీ కొన్ని కారణాల వల్ల ఆగిపోయింది. ఈ ఏడాది ఏప్రిల్‌లో మళ్లీ కమిటీలు ఏర్పాటు చేసి కొత్త ప్రతిపాదనలు తెప్పించుకుంది. ఇప్పుడు వాటి ఆధారంగా సవరణలు చేయనుంది.

కోర్ అర్బన్ ఏరియాలో భారీగా పెంపు

ప్రస్తుతం బహిరంగ మార్కెట్‌లో వ్యవసాయ భూముల రేట్లు భారీగా ఉన్నాయి. కానీ ప్రభుత్వ మార్కెట్ వ్యాల్యూ మాత్రం చాలా తక్కువగా ఉంది. ఈ నేపథ్యంలో మార్కెట్ వ్యాల్యూ పెంచి, వ్యత్యాసాన్ని తగ్గించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనివల్ల ప్రభుత్వానికి రిజిస్ట్రేషన్ల ఆదాయం రావడంతో పాటు రైతులకూ లాభం చేకూరుతుందని భావిస్తున్నది. ప్రస్తుతం ఎకరాకు రూ.6 లక్షల మార్కెట్ వ్యాల్యూ ఉన్న భూమి విలువ రూ.12 లక్షల నుంచి రూ.18 లక్షల వరకు పెరిగే అవకాశం ఉంది. కోర్ అర్బన్ ప్రాంతాల్లో ఎకరా భూమి మార్కెట్ వ్యాల్యూ రూ. 20 లక్షలు ఉండగా, దాని విలువ బహిరంగ మార్కెట్‌లో రూ.10 కోట్ల నుంచి రూ.20 కోట్లు పలుకుతున్నది. ఇలాంటి ప్రాంతాల్లో మార్కెట్ విలువలు 300 శాతానికి పైగా పెరగనున్నాయి.

పెరగనున్న ఓపెన్ ప్లాట్ల రేట్లు

ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) పరిసరాల్లోని నివాస స్థలాల విలువలు భారీగా పెరగనున్నాయి. ఓపెన్ ప్లాట్లు, ఇండ్ల రేట్లు గరిష్టంగా 2 నుంచి 3 రెట్లు పెరగనున్నాయి. రియల్ ఎస్టేట్ రంగంలో ఉన్న ప్రస్తుత డిమాండ్‌ను, మార్కెట్ రేట్లను దృష్టిలో ఉంచుకుని రెండు నుంచి మూడింతలు పెంచేలా నిర్ణయం తీసు కున్నారు. రీజినల్ రింగ్ రోడ్డు, రీజినల్ రింగ్ రైలు,




భారత్ ఫ్యూచర్ సిటీ వంటి వాటితో ఈ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు వేగంగా అభివృద్ధి చెందుతు న్నాయి. ఫలితంగా ఈ ప్రాంతాల్లోని భూములకు డిమాండ్ ఎక్కువగా ఉంది. ఇప్పుడు పెరగనున్న మార్కెట్ వ్యాల్యూ బహిరంగ మార్కెట్ రేట్లకు తగ్గట్టుగా ఉండనుంది. ఈ పెంపుతో ఓఆర్ఆర్ పరిధిలో రెసిడెన్షియల్ ప్లాట్ కొనుగోలు చేయాలను కునే వారికి రిజిస్ట్రేషన్ ఖర్చులు కొంతమేర పెరిగే అవకా శం ఉంది. కానీ, ఇది దీర్ఘకాలంలో భూముల విలు వ, వాస్తవ మార్కెట్ రేట్లకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని తగ్గిస్తుందని అధికారులు చెప్తున్నారు. దీంతో బ్లాక్‌మనీ లావాదేవీలు తగ్గుతాయని, రియల్ ఎస్టేట్ లో మరింత పారదర్శకత వస్తుందని అంటున్నారు.

అపార్ట్‌మెంట్లు, ఫ్లాట్లు కూడా.

అపార్ట్‌మెంట్లు, ఫ్లాట్ల విలువలను కొద్దిమేర పెం చాలని ప్రతిపాదించారు. ప్రస్తుతం ఎస్ఎఫ్టీకి రూ.2,200 ఉండగా, దాన్ని రూ.2,800 వరకు పెంచనున్నారు. పెరుగుతున్న నిర్మాణ ఖర్చులు, స్థిరమైన మార్కెట్ డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నారు. బహిరంగ మార్కెట్ రేట్లకు తగ్గట్టుగా ప్రభుత్వ విలువను సవరిస్తే రియల్ ఎస్టేట్ మార్కెట్లో స్థిరత్వం ఏర్పడుతుందని అధికారులు చెబుతున్నారు. అపార్ట్‌మెంట్లు, ఫ్లాట్ల విలువలను కొద్దిమేరనే పెంచడం వల్ల మధ్యతరగతి ప్రజలపై పెద్దగా భారం పడదని అంటున్నారు.

కమర్షియల్ స్పేస్ రేట్లు తగ్గింపు

వాణిజ్య స్థలాల (కమర్షియల్ స్పేస్) విలువలను తగ్గించాలని ప్రభుత్వం భావిస్తున్నది. ప్రస్తుతం మార్కెట్ రేట్ల కంటే ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ఈ తగ్గింపు ఉండనుంది. ప్రస్తుతం ఎస్ఎఫ్టీకి రూ.7 వేలు ఉన్న వాణిజ్య స్థలాల విలువను రూ.6,500కి తగ్గించాలని రిజిస్ట్రేషన్ల శాఖ ప్రతిపాదించింది. ఈ తగ్గింపు ప్రధానంగా వ్యాపారాలకు, పారిశ్రామిక రంగానికి మేలు చేయనుంది. కొత్త కంపెనీలు తమ కార్యాలయాలు, పరిశ్రమలు నెలకొల్పేందుకు ముందుకొస్తాయి. దీనివల్ల ఆర్థిక కార్యకలాపాలు పెరుగుతాయి. అలాగే వాణిజ్య భవనాల రిజిస్ట్రేషన్ ఖర్చులు తగ్గడం వల్ల ఈ రంగంలో పెట్టుబడులు పెరుగుతాయని ప్రభుత్వం భావిస్తున్నది. ఇది ఉద్యోగాల సృష్టికి కూడా దోహదపడుతుంది. గతంలో అవసరానికి మించి ఎక్కువగా నిర్ణయించిన విలువలను సరిచేసి, వాస్తవ మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా వాటిని మార్చడం లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నారు.

## చామంతి రైతు వినూత్న ఫీట్లు!

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

పెండ్లిమర్రి జిల్లాలోని చామంతి రైతులు కష్టాల కడలిలో ఉన్నారు. ప్రతి ఏటా పెరుగుతున్న సాగు ఖర్చులకుతోడు మార్కెట్లో ధరలు నిలకడగా లేకపోవడంతో చామంతి రైతుల్లో ఆందోళన నెలకొంది. జిల్లాలో పెండ్లిమర్రి, చింతకొమ్మదిన్నె, వేముల, వేంపల్లి, వీరపునాయునిపల్లి, సిద్ధవటం, ఖాజీపేట తదితర మండలాల్లో సుమారు 10 వేల ఎకరాల్లో చామంతి సహా పలు ఇతర రకాల పూల పంటలను సాగు చేస్తున్నారు. జిల్లాలో చామంతిని సాగు చేసే మండలాల్లో పెండ్లిమర్రి ముందువరుసలో ఉంటోంది. ప్రతి ఏటా పెరుగుతున్న సాగు ఖర్చుల నేపథ్యంలో పెండ్లిమర్రి మండలం రంపతాడు పంచాయతీ మమ్ముసిద్దపల్లి గ్రామానికి చెందిన బండి శేఖర్‌రెడ్డి అనే చామంతి రైతు సాగు ఖర్చులు తగ్గించుకునే ప్రయత్నం చేశారు. తన మూడు ఎకరాల పొలంలో సాగు దశ నుంచి కాపు దశ వరకు సాగు ఖర్చులను ఎలా తగ్గించుకోవాలనే ఆలోచన చేశారు. ప్రతిఏటా చామంతి సాగులో కలుపు తీయడం, కోతకు కూలీలు, ఎరువులు, పురుగు మందులు ఖర్చులు ఇబ్బడిముబ్బడిగా పెరిగిపోయాయి. పెరిగిన సాగు ఖర్చులకు అనుగుణంగా మార్కెట్‌లో ధరలు లేకపోవడం, ఉన్న అరకొర ధరలు సైతం నిలకడగా లేకపోవడం వంటి కారణాలతో దినదినగండం నూరేళ్ల ఆయుష్షు అనే చందంగా పరిస్థితి తయారైంది. చామంతిలో సాగు ఖర్చులు తగ్గించుకునే ఆలోచన చేసినట్లు తెలుస్తోంది. కుమార్తె, కుమారులను కాడెద్దులుగా కాడి ఇరు వైపులా కట్టి చామంతి సాగులో కలుపు



తీయడానికి నాగలితో దున్నే ప్రయత్నం చేశారు. ఇటువంటి అరుదైన సన్నివేశం సోషల్ మీడియా కంట పడడంతో వైరల్‌గా మారింది. ఇదేతరహా పరిస్థితిని జిల్లాలోని పలువురు చామంతి రైతులు ఎదుర్కొంటున్న దుస్థితిని కళ్లకు కట్టినట్లు చూపించడం చర్చనీయాంశంగా మారింది.ఫిర్యాదు దారుల సమస్యలు త్వరగా పరిష్కరించాలి : ఎస్పి చాపాడు : ఫిర్యాదుదారుల సమస్యలను త్వరగా పరిష్కరించాలని ఎస్పి ఇ.జి. అశోక్‌కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన స్థానిక పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదు దారులతో మాట్లాడి సమస్య అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదు దారులకు న్యాయం చేయాలని ఎస్ఐ చిన్న పెద్దయ్యను ఆదేశించారు. ఉమెన్ హెల్ప్ డెస్క్‌ను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. మహిళలు, చిన్నారు లపై అఘాయిత్యాలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. వివిధ కేసుల్లో పట్టుబడ్డ వాహనాలను త్వరగా డిస్పోజ్ చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. 25న చలో కలెక్టరేట్ విద్యారంగ సమస్యల పరిష్కారానికై ఈనెల 25న చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తునట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి వీరపోగు రవి తెలిపారు. శుక్రవారం నగరంలోని స్థానిక బాలుర ఎస్సి హాస్టల్‌లో చలో కలెక్టరేట్ పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా వీరపోగు రవి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 14 నెలలు గడుస్తున్నా కనీసం విద్యార్థులకు ఇచ్చిన హామీలు కానీ, విద్యారంగ సమస్యల పరిష్కారం, చట్టం కానీ పూర్తిస్థాయిలో అమలు చేయకపోవడం సిగ్గుచేటని తెలిపారు. జిఒ 77 ను వెంటనే రద్దు చేయాలని పేర్కొన్నారు. చలో కలెక్టరేట్ జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఎఫ్ జిల్లా కమిటి సభ్యులు చారీ, నగర ఉపాధ్యక్షులు శ్రీను, అఖిలేష్, నగర నాయకులు, నవీన్, మనోహర్, నారాయణ, రంగ స్వామి, నాయకులు పాల్గొన్నారు.శిల్పాల పరిశోధకురాలు వైవీయూ సందర్శన డిప్యూటీ కమాండెంట్ 168 బిసి ఆర్‌పిఎఫ్ ఆర్పీఎఫ్ బీజాపూర్ చత్తీష్‌ఘడ్ రాష్ట్రాల ఆలయ ఐకోనోగ్రఫీ(సంప్రదాయ శిల్పాల) పరిశోధకురాలు, సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కె.షర్మిల యోగి వేమన విశ్వవిద్యాలయం లలిత కళల విభాగాన్ని పరిశోధన నిమిత్తం సందర్శించారు.